


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## ఉల్లి రైతులకు బాసటగా సీఎం చంద్రబాబు

- వారిని ఆదుకునేందుకు అన్నివిధాలా కృషి
- హెక్టారుకు రూ.50వేల ఆర్థికసాయం పట్ల మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు

4

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధం



రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు, రాష్ట్రాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం' చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్‌నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువువద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువుగట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగాఉన్న చెత్తను, గట్టువద్ద పేరుకున్న వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు శుభ్రం చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు.

2

- ప్లాస్టిక్ రహిత ఏపీ ఆవిష్కరణే కూటమి లక్ష్యం
- 2026 జూన్‌నాటికి ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం
- చెత్తకే కాదు.. చెత్త రాజకీయాలకూ చరమగీతం పాడతా
- కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు
- రాజకీయ ముసుగులో రౌడీయిజం చెలాయిస్తే సహించను
- వరికపూడిశెల పూర్తిచేసి పల్నాడు పల్లెల్లో జలాలు పారిస్తా..
- ప్రభుత్వం ఆధ్వర్యంలో కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు
- మాచర్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి





## పరకా'మనీ దొంగ' వెనుక వైసీపీ నేతలు

- రూ.వంద కోట్లు దోచుకున్నారు
- శ్రీవారి సొత్తునూ వదలని వైసీపీ గజదొంగలు
- వారికి అండగా తాడేపల్లి ప్యాలెస్, నాటి టీటీడీ చైర్మన్ భూమన
- జగన్ పాపం పండి వీడియోలు బయటపడ్డాయి
- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్



6

వైసీపీ గజదొంగలు తిరుమల శ్రీవారి సొత్తును కూడా వదలకుండా దోచుకున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. వందకోట్ల పరకా'మనీ దొంగ' వెనుక వైసీపీ నేతలు ఉన్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలిందని ధ్వజమెత్తారు. అరాచకం పెచ్చరిల్లిందని.. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్‌గా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు.

## పల్నాట రక్తం కాదు, నీళ్లు పారిస్తా

- మాచర్లలో శాశ్వతంగా శాంతి నెలకొల్పుదాం
- భవిష్యత్‌లో ఇక్కడ టీడీపీకి ఓటమి ఉండదు..
- మీకు సమర్థులైన నాయకులను ఇచ్చాను
- రౌడీ రాజకీయాలను ఇక పాతరేయండి..
- మాచర్ల శ్రేణులకు సీఎం చంద్రబాబు పిలుపు

4



అశాంతి రాజకీయాలతో మాచర్లలో ఏళ్లపాటు అరాచకం రాజ్యమేలింది. దుష్ట రాజకీయాలతో పల్నాడులో రక్తం పారించారు. మాచర్ల కార్యకర్తలు ఎన్నో కష్టాలను ఎదుర్కొని... ఎన్నో పోరాటాలు సాగించి... గెలుపు సాధించారు. ఇక మాచర్ల రాజకీయాలు మారాలి. ఇక్కడ శాశ్వతంగా శాంతి నెలకొల్పాలి. రాజకీయాల కోసం రక్తం పారించిన చోటే.. శాంతి నెలకొల్పి నీళ్లు పారిస్తా. హత్యా రాజకీయాలకు సమాధి కట్టి.. మాచర్లలో టీడీపీ శాంతి సంస్కృతిని నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

## ఉల్లి రైతులకు అండగా ప్రభుత్వం

- హెక్టారుకు రూ.50,000 సాయం
- కర్నూలులో 24,218 ఉల్లి రైతులకు లబ్ధి
- కిలో రూ.12కు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం
- రైతుల పట్ల చిత్తశుద్ధిని చేతల్లో చూపిస్తున్న సీఎం చంద్రబాబు
- టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



9

## శ్రీవారి హుండీనీ వదలని వైసీపీ దొంగల ముఠా

- హుండీ దొంగలకు అండగా జగన్ బ్యాచ్
- అప్పట్లో టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమనకూ ఈ పాపంలో భాగం
- విచారణ జరిపి దోషులను శిక్షిస్తాం
- దోచుకున్న ప్రతిపైసా టీటీడీకి అప్పగిస్తాం
- బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



8

## సాంఘిక సంక్షేమ గురుకులాలకు.. రూ.64 లక్షలతో మెడికల్ కిట్లు

- విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- కొండపి గురుకుల పాఠశాలలో కిట్లు పంపిణీ చేసిన మంత్రి

- వివరాలు 7 లో..

## బీసీ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం



- బాధ్యత పెంచిన 'స్కోచ్' అవార్డు
- అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత స్పష్టీకరణ
- ఢిల్లీలో స్కోచ్ అవార్డు అందుకున్న మంత్రి

- వివరాలు 5 లో..



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధం

- ప్లాస్టిక్ రహిత ఏపీ ఆవిష్కరణే కూటమి లక్ష్యం
- 2026 జూన్‌నాటికి ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం
- చెత్తకే కాదు.. చెత్త రాజకీయాలకూ చరమగీతం పాడతా
- కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు
- రాజకీయ ముసుగులో రౌడీయిజం చెలాయిస్తే సహించను
- వరికపూడిశెల పూర్తిచేసి పల్నాడు పల్లెల్లో జలాలు పారిస్తా..
- ప్రభుత్వం ఆధ్వర్యంలో కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు
- మాచర్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి



మాచర్ల (చైతన్య రథం): రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు, రాష్ట్రాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం' చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్‌నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువువద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువుగట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగాఉన్న చెత్తను, గట్టువద్ద పేరుకున్న వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు శుభ్రం చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

### కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్ర్యం

రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచిపాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

"మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటివారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేకపోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి? ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థమవుతోంది. రాజీవ్‌గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠానేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి. విద్రోహ శక్తులుగా మారకూడదు" అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

### చెత్తనే కాదు... చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా

"స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కోసం పల్నాడుకు వచ్చాను. స్ఛచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్తపన్నుతోపాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతోపాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశారు. 33 వేలకుపైగా మెజారిటీతో మాచర్ల చరిత్రలోలేని విధంగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు గెలిపించారు. మాచర్ల పేరు వినగానే నాకు తోట చంద్రయ్య, జాలయ్య, నంబూరి శేషగిరిరావులాంటి ప్రజాస్వామ్య వీరులు గుర్తొస్తారు. మెడపై కత్తి పెట్టినా కూడా జై చంద్రబాబు అంటూ చంద్రయ్య ప్రాణాలు వదిలాడు. జాలయ్యను అతి కిరాతంగా హతమార్చారు. ప్రజాస్వామ్యం కోసం నంబూరి శేషగిరిరావు పోరాడారు. వారందరికీ నిండు మనసుతో నివాళి అర్పిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### వరికపుడిశెలను పూర్తి చేసే బాధ్యత కూటమిదే

పల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షమందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటిదశలో 1.54 టీఎంసీ, రెండో దశలో 6.32 టీఎంసీ నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజావేదికతో కూల్చివేత మొదలుపెట్టి పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేశారు. మేం మళ్లీ అధికారంలోకి వచ్చివుంటే 2020 నాటికే పోలవరం పూర్తయ్యేది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక పనులు వేగవవంతమయ్యాయి. 2027నాటికి పోలవరం పూర్తిచేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళను సంతరించుకున్నాయి. శ్రీకాకుళంలో ఉన్న వంశధారను, గోదావరి, కృష్ణా, రాయలసీమలో పెన్నానదిని అనుసంధానిస్తాం. ఇప్పటికే గోదావరి కృష్ణానదిని అనుసంధానించాం. త్వరలోనే గోదావరి వంశధారను అనుసంధానించి పెన్నాను కూడా కలుపుతాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు అందించే బాధ్యత తీసుకుంటాను" అని సీఎం ఉద్ఘాటించారు.

### ప్రభుత్వం తరపున కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు

మాచర్లను మోడల్ మున్సిపాలిటీగా తయారు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టిపెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామన్నారు. కారంపొడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మిర్చి రైతుల విజ్ఞప్తిమేరకు మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

### స్వచ్ఛాంధ్ర- పచ్చదనం పెంపులో భాగస్వాములవ్వాలి

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పని చేస్తున్నారన్నారు. అక్టోబర్ 2కంటే ముందుగానే గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను 100 శాతం క్లియర్ చేశామన్నారు. ఈ లక్ష్య సాధనలో సమర్థవంతంగా పనిచేసిన శానిటేషన్ కార్మికులకు, మునిసిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు తెలిపారు. "సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్తనుంచి సంపద సృష్టిస్తూనే.. ప్రజలకిచ్చే చెత్తకు నిత్యావసరాలు ఇస్తూ డబ్బులు ఆదా చేస్తున్నాం. చెత్తనుంచి కరెంటు, కంపోస్టు తయారు చేస్తున్నాం. కొంతచెత్తను రీసైక్లింగ్‌కు పంపిస్తున్నాం. అలాగే డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వరకు స్వచ్ఛత హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫాయీ మిత్ర సురక్షిత శిబిరాలు, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులకు బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్రస్థాయి, 1,421 జిల్లాస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబర్ 2న సఫాయి మిత్రలు, శానిటేషన్ వర్కర్లు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు, స్వచ్ఛ వాలంటీర్లను జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడూ భాగస్వామి కావాలి అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### పేదలకు లబ్ధి కలిగేలా నిర్ణయాలు

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు సూపర్ హిట్ చేశారని సీఎం అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశామన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వెల్లడించారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందిస్తున్నామని, తొలివిడతగా రైతుల ఖాతాల్లో రూ.7వేల చొప్పున రూ.3173 కోట్లు జమ చేశామన్నారు. అత్యంత పారదర్శకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు.ఏడాదిన్నరలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని.. 9 లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ-4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందించబోతున్నామని వెల్లడించారు. ప్రజలందరికీ లబ్ధి కలిగించేలా జీఎస్టీ సంస్కరణలు వచ్చాయని సీఎం అన్నారు. 99రకాల వస్తువులు 5 శాతం స్లాబ్‌లోకి వచ్చాయని, తద్వారా ధరలు తగ్గుతాయని ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల ధరలు దిగివస్తాయని వెల్లడించారు. అనంతరం పీ-4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు.






















Dachepalli




స్వచ్ఛ ఆంధ్ర

చైతన్యరథం

# పల్నాట రక్తం కాదు, నీళ్లు పారిస్తా

- మాచర్లలో శాశ్వతంగా శాంతి నెలకొల్పుదాం
- భవిష్యత్‌లో ఇక్కడ టీడీపీకి ఓటమి ఉండదు..
- మీకు సమర్థులైన నాయకులను ఇచ్చాను
- రౌడీ రాజకీయాలను ఇక పాతరేయండి..
- మాచర్ల శ్రేణులకు సీఎం చంద్రబాబు పిలుపు



మాచర్ల (చైతన్య రథం): అశాంతి రాజకీయాలతో మాచర్లలో ఏళ్లపాటు అరాచకం రాజ్యమేలింది. దుష్ట రాజకీయాలతో పల్నాడులో రక్తం పారించారు. మాచర్ల కార్యకర్తలు ఎన్నో కష్టాలను ఎదుర్కొని... ఎన్నో పోరాటాలు సాగించి... గెలుపు సాధించారు. ఇక మాచర్ల రాజకీయాలు మారాలి. ఇక్కడ శాశ్వతంగా శాంతి నెలకొల్పాలి. రాజకీయాల కోసం రక్తం పారించిన చోటే.. శాంతి నెలకొల్పి నీళ్లు పారిస్తా. హత్యా రాజకీయాలకు సమాధి కట్టి.. మాచర్లలో టీడీపీ శాంతి సంస్కృతిని నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు.. కార్యక్రమం అనంతరం మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 'మాచర్ల కార్యకర్తలు ఎన్నో కష్టాలను భరించారు. ఎన్నో పోరాటాలు చేశారు. గెలుపును సాధించారు. కార్యకర్తల పోరాటాలు, త్యాగాలవల్లనే 20 ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగుదేశం జెండా మాచర్లల్లో రెపరెపలాడుతోంది' అంటూ ప్రశంసించారు. రౌడీయిజాన్ని తట్టుకుని నిలబడగలిగితే మాచర్ల ఎప్పుడూ టీడీపీదేనని చంద్రబాబు అన్నారు. వైసీపీ అరాచకాలను అడ్డుకునే విషయంలో గతంలో జరిగిన పొరపాట్లకు అస్కారం లేకుండా చూశామన్నారు. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా మాచర్లలో గెలుపొందాలనే బ్రహ్మానందరెడ్డికి టిక్కెట్ ఇచ్చానని, చాలామంది బ్రహ్మానందరెడ్డికి అడ్డం పడినా.. ఆయనైతేనే కరెక్టని టిక్కెట్ ఇచ్చానని, తన నమ్మకాన్ని బ్రహ్మానందరెడ్డి నిలబెట్టుకున్నారని అభినందించారు. 'మీకు ఇప్పుడు ఓ పక్క బ్రహ్మానందరెడ్డి. మరోపక్క లావుకృష్ణదేవరాయలు ఉన్నారు. ఒకరు ఎమోషనల్‌గా, దూకుడుగా ఉంటారు. ఇంకొకరు కూల్‌గా రాజకీయం చేస్తారు. మాచర్లలాంటి నియోజకవర్గానికి ఇద్దరూ అవసరమే. మాచర్లలో ఏళ్లపాటు అరాచకం సాగింది. అయితే 2024 ఎన్నికలనుంచి ఈ నియోజకవర్గంలో మనుషులు మారారుగానీ... కొందరు రాజకీయనేతలు మారలేదు. మాచర్లలో హత్యా రాజకీయాలు పోవాలి. హత్యకు ప్రతీకారంగా హత్య చేయడం కాదు. వాళ్లను రాజకీయంగా సమాధి చేయాలి. భవిష్యత్తులో మాచర్లలో టీడీపీకి ఓటమి అనేదే ఉండదు. పల్నాడులో రక్తం పారడం కాదు.. నీళ్లు పారిస్తాం. నీళ్లు తెచ్చి మార్పు చూపిస్తాం' అని చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. మాచర్లలో శాశ్వతంగా శాంతిని నెలకొల్పే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. 'రౌడీ రాజకీయాలకు ఇక మాచర్లలో స్థానం లేదు. శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే విపరీతమైన ఆలోచనలున్న వ్యక్తులకు ఇక్కడ కాలం చెల్లింది. ప్రజలకు చెడ్డపేరు తెచ్చే పనులు మన పార్టీ కార్యకర్తలు చేయరు.. చేయబోరు. ప్రజల్లో టీడీపీ కార్యకర్తలకు మంచి పేరుంది కాబట్టే ఇన్నాళ్లు నిలబడగలిగాం. రాయలసీమలో ఫ్యాక్షన్ లేకుండా చేశాం. నీళ్లిచ్చాం. పరిశ్రమలు తెచ్చాం. దీంతో మొన్నటి ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలు గ్రహించి అద్భుత విజయాన్ని అందించారు. రాయలసీమలో ఈసారి గతానికంటే ఎక్కువ సీట్లే వస్తాయి. 15 నెలల్లో ఆ ప్రాంతంలో గ్రాఫ్ మరింత పెరిగింది. పార్టీ మరింత బలపడింది. అలాగే, పల్నాడులో కూడా ఇక అభివృద్ధి రాజకీయాలు మాత్రమే ఉండాలి. ఫ్యాక్షన్‌ను, రౌడీలను శాశ్వతంగా తరిమేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, జల్‌జీవన్ మిషన్, అమృత్ కార్యక్రమాల ద్వారా ఇంటింటికీ నీరందించే కార్యక్రమం చేపట్టామన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు కలను సాకారం చేసి చూపిస్తానని, పల్నాడులో మిర్చి బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి రూ.50 కోట్లు కేటాయించాం. శాశ్వతంగా అధికారంలో ఉండాలంటే... దానికి అనుగుణంగానే పని చేయాలి. కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచన చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం. కార్యకర్తలకు బీమా కల్పిస్తున్న ఏకైక పార్టీ మనదే. గడచిన ఎన్నికల్లో ప్రతి ఇంటికీ వెళ్లి... గ్యారెంటీ మాది అంటూ హామీలిచ్చింది కార్యకర్తలే. కార్యకర్తల గౌరవం నిలబెట్టేలా... హామీలను అమలు చేస్తున్నాం. చరిత్రలో ఇంతటి సంక్షేమం ఎవరూ, ఎప్పుడూ చేయలేదు. ఇంత సంక్షేమం అందిస్తూ అభివృద్ధి కూడా చేస్తున్నాం. ఓట్లేయించే బాధ్యత కార్యకర్తలది. కార్యకర్తలను గుర్తించి పదవులతో గౌరవించే బాధ్యత నాది. గత ప్రభుత్వ పాలనలో మీరు పడిన కష్టాలు, చేసిన పోరాటాలు, మీ త్యాగాలు ఎప్పటికీ మరిచిపోను. ఈ ప్రాంత ప్రజల కోరికమేరకు కారంపూడి పల్నాటి వీరారాధన ఉత్సవాలు ప్రభుత్వ పరంగా నిర్వహిస్తాం. ఈమేరకు ఇప్పటికే జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చాను" అని సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.



# రైతు కోసమే సాహసం

## ఉల్లి రైతుకు హెక్టారుకు రూ.50వేలు

- ఆర్థిక కష్టాలున్నా.. సంక్షేమ నిర్ణయం
- ఏ విషయంలోనూ ఆందోళన వద్దు
- రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది
- రైతులకు ట్వీట్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ప్రభుత్వం తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఉల్లి సాగు విస్తీర్ణం పెరగడం.. అధిక వర్షాల కారణంగా ఇబ్బందుల్లోపడిన ఉల్లి రైతుకు ధైర్యం చెబుతూ.. కూటమి ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుంది. పంటతో సంబంధం లేకుండా.. ఈ-క్రాప్ ఆధారంగా ఉల్లి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక వెసులుబాటు ప్రకటించింది. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా చేసిన ట్వీట్‌లో ఉల్లి రైతుకు ధైర్యం చెప్పిన సీఎం చంద్రబాబు.. రైతుల విషయంలో కూటమి ప్రభుత్వ విధానాన్ని ప్రస్తావించారు. "రైతుకు మద్దతు ధర విషయంలో ఏసమస్య వచ్చినా... కూటమి ప్రభుత్వం ఒకడుగు ముందుకు వేసి వారికి అండగా నిలుస్తోంది. సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు వర్షాల కారణంగా ఉల్లి ధర తగ్గి రైతులు నష్ట పోతుంటే వారిని ఆదుకోవడానికి కీలక నిర్ణయం తీసుకున్నాం. ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేలు చెల్లించాలని నిర్ణయించాం. ఈ నిర్ణయంతో 45 వేల ఎకరాల్లో ఉల్లి సాగు చేసే రైతులకు లబ్ధి చేకూరుతుంది. రైతులు ఉల్లి పంట పూర్తిగా సిద్ధమైన తర్వాత ఆరబెట్టి,గ్రేడింగ్ చేసి వారికి మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చు. వారి పంటతో సంబంధం లేకుండానే ఈ-పంట ఆధారంగా హెక్టారుకు రూ.50 వేలు చెల్లిస్తాం. ఆర్థికంగా ప్రభుత్వంపై భారమైనా... రైతుల శ్రేయస్సు కోసం గతంలో ఎన్నడూలేని విధంగా నిర్ణయం తీసుకున్నాం.

ఇదొక్కటే కాదు...15 నెలల కూటమి ప్రభుత్వంలో రైతులకు అండగా ఉండే విషయంలో ఎప్పుడూ వేగంగానే స్పందించాం. పీఎం కిసాన్ -అన్నదాత సుఖీభవ కింద రూ.3200 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. మామిడి రైతులు మద్దతు ధర కోల్పోతే రూ.260 కోట్లు ఇచ్చి ఆదుకున్నాం. అంతర్జాతీయ మార్కెట్ల కారణంగా హెచ్‌డి పొగాకు ధర పతనమైతే రూ.271 కోట్లు ఖర్చు చేసి వారికి భరోసా కల్పించాం. రూ.14 కోట్లు ఖర్చు చేసి కోకో గింజలకు కిలోకు రూ.50లు చెల్లించాం. కాఫీ పంటకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీకి రూ.50లు నష్టపరిహారం ఇచ్చి గిరిజన రైతులకు సాయంగా నిలిచాం. టమాటా రైతులు నష్టపోకుండా మద్దతు ధర లభించేలా రూ.12కోట్లు ఖర్చు చేసి మార్క్‌ఫెడ్ ద్వారా సేకరించి ఆదుకున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో డబ్బులు అకౌంట్లలో వేశాం. 15 నెలల కాలంలో ధాన్యం కొనుగోలుకు రూ.13,500 కోట్లు ఖర్చు చేశాం. రైతుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. అన్నదాతలు ఎవరూ ఏ విషయంలోనూ ఆందోళన చెందవద్దు. మెరుగైన సాగు పద్ధతులు పాటిస్తూ... డిమాండ్ ఉన్న పంటలు సాగుచేస్తూ... ప్రభుత్వ సూచనలు అనుసరిస్తూ... సాగును లాభదాయకం చేసుకుందాం" అని సీఎం చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఉల్లి రైతులకు బాసటగా సీఎం చంద్రబాబు

- వారిని ఆదుకునేందుకు అన్నివిధాలా కృషి
- హెక్టారుకు రూ.50వేల ఆర్థికసాయం పట్ల మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థికసహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటిఇబ్బందులువచ్చినా వెంటనే స్పందించి తగుచర్యలుతీసుకుంటున్నట్లు ఆయనతెలిపారు. హెక్టారుకు రూ.50 వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు కష్టాన్ని గుర్తించి న్యాయమైన ధరలు వచ్చేలా కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు.గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టీజీ భరత్ శనివారం ఒక ప్రకటనలో గుర్తుచేశారు.












# బీసీ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- బాధ్యత పెంచిన 'స్కోచ్' అవార్డు
- అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత స్పష్టీకరణ
- ఢిల్లీలో స్కోచ్ అవార్డు అందుకున్న మంత్రి

న్యూఢిల్లీ/అమరావతి (చైతన్యరథం): వెనుకబడిన తరగతులకు గౌరవ ప్రదమైన జీవనంతో పాటు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ యువతకు ప్రభుత్వ నిర్వహణలో భాగస్వామ్యం కల్పిస్తూ అధిక ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాల అందించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. న్యూఢిల్లీలోని ఓక్ హాల్ లో శనివారం జరిగిన స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రానికి వచ్చిన అవార్డును ఆమె స్వీకరించారు. పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ సోషల్ జస్టిస్ సెక్యూరిటీ విభాగంలో బంగారు స్కోచ్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. అన్న ఎన్టీఆర్ వెనుకబడిన తరగతులను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సాహించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను



రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారు. అభివృద్ధి అట్టడుగు వర్గాలకు తీసుకెళ్లినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాని నరేంద్రమోదీ భావిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో బీసీ నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమ శాఖ వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో మెగా డీస్సీకి ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా నిర్వహించిన శిక్షణా కేంద్రాల్లో 1,674 మందికి, ఆన్ లైన్ ద్వారా మరో 4,774 మందికి ఇలా మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో శిక్షణ పొందిన వారిలో 246 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారన్నారు. విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా 83 మందికి సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ అందజేయగా, వారిలో గ్రూప్ 2 మెయిన్స్ కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ - 1కు పది మంది ఎంపికయ్యారన్నారు. ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారన్నారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు మరో మరో ఆరుగురు, ఆర్.ఆర్.బి లోకో పైలట్ గా మరో అభ్యర్థి ఎంపికయ్యారన్నారు. మరికొన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు మరికొందరు అర్హత సాధించారన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ అందజేసినందుకు గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును బీసీ సంక్షేమ శాఖకు ప్రకటించడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. అవార్డు స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. రాబోయే కాలంలో బీసీ యువతకు అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందివ్వనున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నామన్నారు. విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో మెగా బీసీ స్టడీ సర్కిళ్లను నిర్మించే ఆలోచన ఉందన్నారు.

అంతకుముందు స్కోచ్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ కొచ్చార్, ప్రొఫెసర్ మహేందర్ దేవ్ చేతుల మీదుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వందకోట్ల పరకా'మనీ దొంగ' వెనుక వైసీపీ నేతలు

- శ్రీవారి సొత్తూ దోచుకున్న వైసీపీ గజదొంగలు
- వారికి అండగా తాడేపల్లి ప్యాలెస్, నాటి టీటీడీ చైర్మన్ భూమన
- జగన్ పాపం పండి వీడియోలు బయటపడ్డాయి
- ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): వైసీపీ గజదొంగలు తిరుమల శ్రీవారి సొత్తునూ దోచుకున్నారు..100 కోట్ల పరకా'మనీ' దొంగ వెనుకాల ఆ పార్టీ నేతలు ఉన్నారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ ఒక వీడియో పోస్ట్ చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేసారు జగన్. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్ల మేర రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు.

అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు.. అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ.. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసినా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



## పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తే

# సీఎం చంద్రబాబు ధ్యేయం



- ఏడాదిలోనే సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు రూ.300 కోట్లు ఖర్చు
- గురుకులాల్లో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం
- పీ 4 ద్వారా పేదరికం లేని సమాజానికి సీఎం చంద్రబాబు కృషి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- గుంటూరులో సాంఘిక సంక్షేమ సమీకృత వసతి గృహం ప్రారంభోత్సవం

గుంటూరు (చైతన్యరథం): పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ స్టేడియం ఎదురుగా కోడిగుడ్డు సత్రంలో రూ.3.48 కోట్ల అంచనా విలువతో ఎస్‌సిఎస్‌పి నిధులు, నిర్వహణ గ్రాంటుతో సాంఘిక సంక్షేమ శాఖ నిర్మించిన సాంఘిక సంక్షేమ సమీకృత వసతి గృహాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి మంత్రి డా.స్వామి ప్రారంభించారు. అనంతరం డా. బీఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. రూ.3.48 కోట్లతో గ్రౌండ్, మొదటి అంతస్తులో నిర్మించిన హాస్టల్ భవనంలోని మొత్తం 18 డార్మెట్రీలు, డైనింగ్ హాలు, వెయిటింగ్ హాల్, హెచ్‌డబ్ల్యూఓ రూమ్‌లను మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి డా.స్వామి మాట్లాడుతూ పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. రూ.143 కోట్లతో హాస్టళ్లలో మరమ్మత్తులు చేపట్టాం. రూ.100 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. రూ.58కోట్లతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా హాస్టళ్లలో అదనపు టాయిలెట్లు నిర్మించాం. ఏడాది లోనే సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు రూ.300కోట్లు ఖర్చు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. సంక్షేమ హాస్టళ్లకు 5ఏళ్ళ వైసీపీ పాలనలో ఖర్చు చేసింది కేవలం రూ.20కోట్లే. గురుకు లాల్లో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం, ఐఐటి నీట్‌లో తృటిలో సీటు సాధించలేకపోయిన వారికి లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం పెడుతున్నాం. ఒక వ్యక్తి చదువు వల్ల ఆ కుటుంబం మొత్తం బాగు పడుతుంది.

పీ 4ద్వారా పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు.ఎన్ని ఇబ్బం దులున్నా ఎన్నికల్లోఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని మంత్రి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు, వేమూరు శాసనసభ్యులు మహమ్మద్ నజీర్, గళ్లా మాధవి,బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనందబాబు, గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ చైర్మన్ గోళ్ళ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజేపీలో

# ప్రమోషన్ల సందడి






- పదోన్నతుల కోసం ఏళ్ల తరబడి నిరీక్షణ
- మంత్రి సవిత ఆదేశాలతో కదలిక
- 30 మందికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు
- పీజీటీలుగా 16 మందికి, ప్రిన్సిపాళ్లుగా 14 మందికి ప్రమోషన్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత జోక్యంతో ఎంజేపీ గురుకులాల్లో పదోన్నతుల సందడి నెలకొంది. 30 మందికి పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది. గత కొన్నేళ్ల నుంచి ఎంజేపీలో పదోన్నతులు లేకపోవడంతో సిబ్బంది తీవ్ర నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో మంత్రి సవిత దృష్టికి ప్రమోషన్ల విషయాన్ని అధికారులు తీసుకొచ్చారు. సాధ్యాసాధ్యాలను పరిగణలోకి తీసుకుని తక్షణమే పదోన్నతులకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి మరుగునపడిన పదోన్నతుల ఫైల్‌కు కదలిక వచ్చింది. టీజీటీగా పనిచేస్తున్న 16 మందికి పీజీటీలుగా ప్రమోషన్ కల్పించారు. పీజీటీలుగా పని చేస్తున్న 14 మందికి ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఎంజేపీలో ప్రమోషన్ల సందడి నెలకొంది. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న పదోన్నతులు రావడంపై 30 మంది టీజీటీ, పీజీటీ ఉద్యోగుల్లో ఆనందం నెలకొంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, మంత్రి సవితకు వారంతా ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టీకరణ
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి

బనగానపల్లె (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. శనివారం నంద్యాల జిల్లా బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి జనార్దన్ రెడ్డి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.





మాచర్లలో స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉదయం స్థానిక చెరువువద్ద పారిశుధ్య కార్మికులతో సీఎం చంద్రబాబు చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రానికి కార్మికులు చెత్త మొత్తం తొలగించి శుభ్రపరిచారు. ఆ ప్రాంతంలో కూర్చునేందుకు సిమెంట్ బల్లలు వేసి, మొక్కలు నాటారు. ఈ బృహత్తర కార్యమాన్ని నిర్వహించిన పారిశుధ్య కార్మికులను సీఎం చంద్రబాబు అభినందించారు. స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు పచ్చదనం పెంచేలా చెట్లు నాటడం ప్రశంసనీయమని కార్మికులపై ప్రశంసలు కురిపించారు.




### సాంఘిక సంక్షేమ గురుకులాలకు..

## రూ.64 లక్షలతో మెడికల్ కిట్లు



- **విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**
- **మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
- **కొండపి గురుకుల పాఠశాలలో కిట్లు పంపిణీ చేసిన మంత్రి**

తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ పాఠశాలలకు 64లక్షల రూపాయలకుపైగా విలువైన మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశంజిల్లా కొండపిలోని గురుకుల పాఠశాలకు మెడికల్ కిట్టును శనివారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్ట్రెచ్చర్, విద్యార్థుల ఎత్తు, బరువు కొలిచే పరికరం, శరీర ఉష్ణోగ్రత, హిమోగ్లోబిన్ కొలిచే పరికరాలు, నెబులైజర్, ఫొటోస్కోప్, టార్చ్‌లైట్, తదితర పరికరాలు ఉండే ఈ కిట్టు రూ.30వేలకు పైగా విలువైనదని చెప్పారు.రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని మంత్రి వివరించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు వారి ఆరోగ్యంపైనా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని చెప్పారు. పిల్లల ఆరోగ్యానికి పూర్తి భద్రత, బాధ్యత వహించడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టేలా కృషి చేయాలని టీచర్లకు ఆయన పిలుపునిచ్చారు. స్టాఫ్ నర్స్ పోస్టులను కూడా త్వరలోనే భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటానని మంత్రి ప్రకటించారు.

#### దసరా తర్వాత లాంగ్ టర్మ్ కోచింగ్

నీట్‌లో తృటిలో ర్యాంకు కోల్పోయిన విద్యార్థులకు దసరా తరువాత విజయవాడలో లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఐఐటి, నీట్ కోచింగ్‌సెంటర్లను మూడు నుంచి పదికి పెంచి ఈ ఏడాది అడ్మిషన్లు చేపట్టామన్నారు. ఈఏడాది ర్యాంకులు సాధించిన 55మంది విద్యార్థులను ఇటీవల ముఖ్యమంత్రి అభినందించి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక ప్రోత్సాహం అందచేసినట్లు మంత్రి చెప్పారు. వచ్చే ఏడాది ఈ సంఖ్య 150కి తగ్గకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆయన తెలిపారు. దానికి అనుగుణంగా పనిచేయాలని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. తమ శాఖ ఇప్పటికే హాస్టళ్ల బలోపేతానికి చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. రూ.143కోట్లతో మరమ్మతులు, రూ.100 కోట్లతో కొత్త భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలోనే మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణానికి మరో 200 కోట్ల రూపాయలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఓ జయ, డబ్ల్యూహెచ్ఓ శ్రీనివాసాచారి, ఎనిమిది మంది గురుకులపాఠశాలలప్రిన్సిపాళ్ళు, హెల్త్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఉల్లి రైతుకు హెక్టారుకు

# రూ.50 వేలు సాయం

### -ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రికార్డు మద్దతు ప్రకటించిన చంద్రన్న

**జగన్ పాలనలో ఉల్లి ధర రూ.2లకు పడిపోయినా.. ఈ స్థాయిలో మద్దతివ్వలేదు, ఆదుకున్నదీ లేదు.**

**రైతు బాంధవుడు చంద్రన్న.. రైతు ద్రోహి జగన్‌రెడ్డి.**

ప్రతి ఉల్లి రైతుకూ హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సాయం ప్రకటించిన చంద్రన్న ప్రభుత్వం. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రికార్డుసాయం. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారంపడినా, రైతుల సంక్షేమం కోసం వెనుకడుగు వేయబోమని ప్రకటించిన సీఎం చంద్రబాబు. కర్నూలులో ఖరీఫ్ సీజన్‌లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారు. ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218మంది రైతులు రాయలసీమలో లబ్ధి పొందనున్నారు.

#### ఉల్లి రైతుపట్ల జగన్‌రెడ్డి నిర్లక్ష్యం

- జగన్‌రెడ్డి పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలో రూ.2-4 వరకూ దిగజారి.. రైతులు రోడ్డెక్కిన సందర్భాలెన్నో.
- ఎన్నికల సమయంలో రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని బీరాలు పలికిన జగన్.. రూపాయి కూడా కేటాయించకుండా మడం తిప్పేశాడు.
- కేవలం 250మంది రైతులనుండి రూ.75 లక్షలతో కొంతఉల్లిని కొనుగోలుచేసి, ఉల్లి రైతును వెన్నుపోటు పొడిచాడు.
- 2019-24 మధ్యకాలంలో అనేకసార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయి.
- ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్య ఉల్లి ధరలు దాదాపు 40 శాతం దిగజారి... ఉల్లి రైతును కన్నీళ్ల పాల్జేశాయి.
- 2019 అక్టోబర్ 19న డోన్ మండలం గోసానిపల్లెకు చెందిన ఉల్లి రైతు ఆంజనేయులు ఆత్మహత్యకు పాల్పడటంతో.. రైతు కుటుంబం రోడ్డునపడింది.
- 2019-24 మధ్య జగన్ పాలనలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానానికి ఎగబాకింది.

#### వివిధ పంటలకు మద్దతు ధర ఇచ్చిన కూటమి ప్రభుత్వం

- ఎన్నికల ముందు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తామని ప్రకటించిన కూటమి.. మొదటి విడతలో రూ.7 వేలు జమచేసింది. ఇందుకు రూ.3,700 కోట్ల భారాన్ని మోసింది.
- మామిడి పంటకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు ప్రభుత్వం జమ చేసింది.
- పొగాకు రైతులనుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీల పంట కొనుగోలు చేసింది. ఇందుకు రూ.273 కోట్లు ఖర్చు చేసింది.
- కోకో గింజలకు కిలోకు రూ.50లు చెల్లించింది. దీనికోసం రూ.50 కోట్లు వెచ్చించింది.
- కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీకి రూ.50లు నష్టపరిహారం, ఎకరాకు రూ.5వేలు ఇచ్చేందుకు నిర్ణయించింది.
- ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించింది. అంతేకాకుండా హెక్టారుకు రూ.50 వేలు ఇచ్చి ఆదుకునేందుకు సాహసోపేత నిర్ణయం తీసుకుంది.
- అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో రైతులకు 90శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్ధరించింది.
- భూసార పరీక్షలు ప్రారంభమై న్యూట్రిషన్స్‌ను రైతులకు అందిస్తోంది.
- ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాకు సొమ్ము జమ చేసింది. గత ప్రభుత్వం పెట్టిన రూ.1670 కోట్ల బకాయిలనూ కూటమి ప్రభుత్వమే చెల్లించింది.
- 15 నెలల్లోనే 68 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుచేసి రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది.
- జగన్ పాలనలో కేవలం 42 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. అందుకు రూ.6 వేల కోట్లు మాత్రమే వెచ్చించారు.
- యంత్ర పరికరాలను సబ్సీడీతో అందిస్తూ రైతులను అభివృద్ధి పథంలో నడిపిస్తోంది కూటమి ప్రభుత్వం.
- అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తూ రైతుకు అండగా నిలబడింది.

#### గత టీడీపీ ప్రభుత్వంలోనూ ఉల్లి రైతును ఆదుకున్న చంద్రన్న

- 2014-2019 మధ్య కూడా చంద్రబాబు ప్రభుత్వం ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకొంది.
- 2016లో ఉల్లి ధరలు పతనమైనప్పుడు.. 7,723మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రూ.7 కోట్లు చెల్లించి అండగా నిలిచింది తెలుగుదేశం ప్రభుత్వం.
- 2018లో 9,740మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ల ఉల్లి కొనుగోలు చేసి.. రూ.6.45 కోట్లు రైతులకు అందించి ఆదుకుంది చంద్రబాబు ప్రభుత్వం.

చైతన్యరథం

## దెబ్బతిన్న కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలిస్తా

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



కోనసీమ ప్రాంతంలో సముద్రపు నీరు చేరి పాడైన కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. డా, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ వెంబడి ఉన్న గ్రామాల్లోని కొబ్బరి తోటల్లోకి సముద్రపు నీరు చేరడం మూలంగా కొబ్బరి చెట్లు తలలు వాల్చేసి వేల ఎకరాలు దెబ్బ తిన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. సముద్రపు పోటు సమయంలో ఉప్పు నీరు వైనతేయ పాయ నుంచి శంకరగుప్తం డ్రెయిన్ లోకి చేరి అక్కడి నుంచి కొబ్బరి తోటల్లోకి వస్తోందది. ఫలితంగా చెట్లు తలలు వాల్చేసి దెబ్బ తిన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. కేశనపల్లి, కరవాక, గొల్లపాలెం, గోగన్నమఠం, శంకరగుప్తం... ఇలా 13 గ్రామాల రైతులు నష్టపోతున్నామని తెలిపారు. ఆ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించాలని నిర్ణయించుకున్నాను. దసరా తరవాత అక్కడికి వెళ్ళి రైతాంగాన్ని కలిసి, తోటలు పరిశీలిస్తా. రైతులతో, ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు, కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో సమస్య పరిష్కారంపై చర్చిస్తానని ఒక ప్రకటనలో పవన్ తెలిపారు.

## ఆ మాట పొరపాటున వచ్చింది

**- నాయీ బ్రాహ్మణుల మనసు నొప్పిస్తే క్షమాపణలు**

**- బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ వివరణ**

బాపట్ల (చైతన్యరథం): బాపట్ల మెడికల్ కాలేజీ అంశంపై మాట్లాడుతూ, జగన్ హయాంలో జరిగిన కొన్ని తప్పిదాలను ఉదాహరణగా చెప్పే క్రమంలో పొరపాటున నాయీ బ్రాహ్మణులపై అనవసరంగా అపార్థం కలిగించే విధంగా మాట బయటకు వచ్చింది.. ఆ మాటను తాను ఉద్దేశపూర్వకంగా అనలేదని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వివరణ ఇచ్చారు. వైసీపీ సోషల్ మీడియా వారు దాన్ని వేరే అర్థంలో దుష్ప్రచారం చేస్తున్నారు. నిజానికి బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నుముక వంటి వారు. బీసీ సోదరులు, నాయీ బ్రాహ్మణులు వారి ఆశీర్వాదం, ఓట్లతోనే ఇటు బాపట్ల నియోజకవర్గంలోనూ, రాష్ట్రవ్యాప్తంగా కూడా తెలుగుదేశం పార్టీని గెలిపించారు. నేను చెప్పిన ఆ మాట ఎవరి మనసునైనా గాయపర్చి ఉంటే, నాయీ బ్రాహ్మణ సోదరులకు, బీసీ సోదరులకు హృదయపూర్వక క్షమాపణలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేర్కొన్నారు. అదేవిధంగా బీసీల హక్కుల పరిరక్షణ కోసం బీసీ చట్టం తీసుకురావడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని మరోసారి భరోసా ఇస్తున్నానన్నారు.

## పరకామణి చోరీలో వైసీపీ నాయకుల ప్రమేయం

**- టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి**

తిరుపతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరిధిలోని పరకామణి విభాగంలో జరిగిన భారీ చోరీవెనుక వైసీపీ నాయకుల సహకారంఉందని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. తాజాగా ఒక వీడియోను విడుదల చేసిన ఆయన, పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి దోచుకున్న దృశ్యాలు అందులో ఉన్నాయని తెలిపారు. ఈ దొంగతనానికి వైసీపీ నాయకులు, అధికారుల సహకరించినట్లుగా కనబడుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ దొంగతనాలు జరిగినాయని, రూ.100కోట్ల వరకు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో కీలకంగా ఉన్న ఓ అధికారి అప్రూవర్‌గా మారను న్నారని, త్వరలోనే అసలైన దోషుల పేర్లు బయటకు వస్తాయని భానుప్రకాష్ తెలి పారు. పరకామణిలో రవికుమార్ దోచు కుంటే వైసీపీ నేతలు, అధికారులు ఆ సొమ్మును పంచుకున్నారని ఆరోపించారు. విచారణ జరిగితే సంచలన విషయాలు బయటికొస్తాయన్నారు. కోట్లాది రూపాయ లను రియల్ ఎస్టేట్ పెట్టుబడులుగా పెట్టారన్నారు. అప్పట్లో టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ఉన్నారని, చోరీ అంశంపై భూమన సమాధానం చెప్పాలని భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు.

### పర్యాటక, అతిథ్య రంగంలో

# పెట్టుబడులకు ఇదే తగిన సమయం

- **ఏపీలో అనుకూల విధానాలు**
- **పెట్టుబడులతో రండి, భరోసా కల్పించే బాధ్యత మాది**
- **ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ ఆహ్వానం**
- **బెంగళూరులో ఎఫ్‌హెచ్‌ఆర్‌ఏఐ సదస్సులో పాల్గొన్న మంత్రి**



అమరావతి/ బెంగళూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక, ఆతిథ్య రంగాలకు స్వర్గధామం అని, ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, హెూటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని పెట్టుబడిదారులకు మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బెంగుళూరులోని హెూటల్ కాన్రాడ్‌లో ఈ నెల 18-20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హెూటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌హెచ్‌ఆర్‌ఏఐ) 55వ వార్షికోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, నోడల్ ఆఫీసర్(పెట్టుబడులు) సత్యప్రభ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో సుస్థిర పర్యాటక అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు, నూతన పర్యాటక పాలసీ 2024-29, ఏపీ పర్యాటకానికి పారిశ్రామిక హెూదా కల్పించటం, పర్యాటక రంగంలో పెట్టుబడుల అవకాశాలను ఏపీ బృందం వివరించింది.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 55వేల గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. విభిన్న పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకి భరోసా ఇచ్చే బాధ్యత తమదని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఏపీలో పర్యాటక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా హిల్టన్, తమరా లెజర్, ది పోస్ట్కార్డ్ హెూటల్, రాడిసన్, సీషెల్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్, మారియట్ ఇంటర్నేషనల్, అట్మాస్ఫియర్ కోర్, స్టెర్లింగ్ హాస్పిటాలిటీ, క్లార్క్స్ ఎక్సోటికా, వైస్రాయ్, వండర్లా అమ్యూజ్మెంట్ పార్కులు, జీఆర్టీ హెూటల్స్, పాపీ హెూటల్స్, ప్రమోద్ గ్రూప్, రామాడా వంటి 40 మంది ప్రముఖ హెూటల్, హాస్పిటాలిటీ, రిసార్టు, అమ్యూజ్మెంట్ పార్కుల ప్రతినిధులను ఆహ్వానించారు. అంతేగాక నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సీఎక్సోలను రావాలని ఆహ్వానించారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**- చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): పేదల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సిఎంఆర్ఎఫ్ ) చెక్కులను అందించడమే దీనికి నిదర్శనం అన్నారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని అర్హులైన 72 మంది లబ్ధిదారులకు రూ.46,06,737 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య ఖర్చులతో పేదలెవరూ ఆర్థికంగా చితికి పోకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తన నియోజకవర్గంలో ఇప్పటివరకు 817 మందికి రూ.6,95,28,782 ఆర్థిక ప్రయోజనం కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆరోగ్య బీమాను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. ' సంజీవని ' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాల సమాచారాన్ని భద్రపరుస్తున్నట్లు తెలిపారు. దీనివలన అనవసరంగా ఆసుపత్రికి వెళ్లకుండా ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారికే తెలియజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి స్వామి స్పష్టం చేశారు.

# శ్రీవారి హుండీనీ వదలని వైసీపీ దొంగల ముఠా

- **హుండీ దొంగలకు అండగా జగన్ బ్యాచ్**
- **అప్పట్లో టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమనకూ ఈ పాపంలో భాగం**
- **విచారణ జరిపి దోషులను శిక్షిస్తాం**
- **దోచుకున్న ప్రతిపైసా టీటీడీకి అప్పగిస్తాం**
- **బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): దేశాన్ని దోచుకున్న బ్రిటిష్ పాలకులు, మహమ్మదీయ చక్రవర్తులు కూడా ఎన్నడూ తిరుమల హుండీని తాకలేదని, కానీ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని కూడా వదలకుండా దోచుకుందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ హయాంలో టీటీడీలో జరిగిన అక్రమాలు, అవినీతిపై బుచ్చి రాంప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భక్తులు ఎంతో భక్తితో, పవిత్రంగా హుండీలో సమర్పించే కానుకలను కూడా గత ప్రభుత్వం దోచుకుందన్నారు. 2023లో పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి డబ్బులు దోచుకెళుతుండగా పట్టుబడ్డాడని, ఆ తర్వాత కేసు పెట్టకుండా వైసీపీ నేతల అండతో సెటిల్మెంట్ చేసుకున్నారని తప్పుబట్టారు. ఈ అక్రమాల్లో 113 కోట్ల రూపాయలు కొట్టేసినట్లు లెక్కలు తేలాయని, అయితే అందులో కేవలం 9 కోట్ల రూపాయలు మాత్రమే తిరిగి టీటీడీకి ఇచ్చారని, మిగతా 103 కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఇలాంటి గజదొంగలు వస్తారనే ముందు జాగ్రత్తతోనే గతంలో టీడీపీ ప్రభుత్వంలో టీటీడీ ఈవోగా పనిచేసిన అధికారి ఆస్తులు వివరాలన్నింటినీ కంప్యూటరైజ్ చేశారన్నారు. వైసీపీ హయాంలో ఈ దోపిడీలు జరిగినప్పుడు టీటీడీ బోర్డు చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి ఇప్పుడు 'అభినవ అన్నమయ్య'గా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ.. అప్పట్లో ఇవన్నీ ఆయన కళ్ళకు కనపడలేదా అని ప్రశ్నించారు. ఈ దోపిడీకి భూమన, అప్పటి ఈవో ధర్మారెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దీనిపై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకుంటామని, దోచుకున్న ప్రతి పైసా తిరిగి టీటీడీకి అప్పగిస్తామని స్పష్టం చేశారు. హుండీ దోపిడీతో పాటు గత ప్రభుత్వం లడ్డూ తయారీలో వాడే నెయ్యిని కూడా అపవిత్రం చేసిందని



ఆరోపించారు. నెయ్యిలో ఏం కలిపారో తెలియదని సిట్ ఎంక్వైరీ, సుప్రీంకోర్టు రిపోర్ట్ వస్తే బండారం బయటపడుతుందని అన్నారు. గతంలో నందిని సంస్థ నుంచి పవిత్రమైన నెయ్యిని తెప్పించేవారు. కానీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చిందని ఆరోపించారు. అంతేకాకుండా, భక్తులు భక్తితో సమర్పించే తలనీలాలను కూడా అక్రమంగా అమ్ముకుని, స్మగ్లింగ్ చేశారని పలుమార్లు పట్టుకున్న సందర్భాలను తామే బయటపెట్టామని చెప్పారు. ఇది దేశ చరిత్రలోనే ఎన్నడూ జరగని విషయమని, ఈ ఘనత గత పాలకులదేనని బుచ్చి రాంప్రసాద్ ఎద్దేవా చేశారు.

### దేవుడంటే సీఎం చంద్రబాబుకు అమిత భక్తి

చిల్డ్రన్స్ హాస్పిటల్ నిర్మాణం కోసం ఒక బోగస్ కంపెనీకి 10 ఎకరాల భూమి కేటాయించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ కంపెనీ కేవలం ఒక చిన్న గదిలో ఉండేది. ప్రజల నుంచి ఆన్‌లైన్‌లో తక్కువ మొత్తాలు వసూలు చేసి హాస్పిటల్ కడతామని చెప్పింది.

ఇది తెలిసినా అప్పటి పాలకమండలి పట్టించుకోలేదని బుచ్చి రాంప్రసాద్ తప్పుబట్టారు. టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు హిందూ ధర్మం, దేవుడంటే ఉన్న భక్తిని ఆయన గుర్తు చేశారు. అలిపిరిలో బాంబుదాడి జరిగిన తర్వాత తనకు రెండో జన్మ వచ్చిందని, ఆ జన్మ ప్రజలకు, దేవుడి సేవకే అంకితమని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. చంద్రబాబు ఎప్పుడూ సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, కానీ వైఎస్సార్సీపీ నేతలకు ఆ భక్తి, గౌరవం లేదని విమర్శించారు. రాజకీయాల కోసం టీటీడీని ఉపయోగించుకుని హిందూ మతంపై బురద చల్లుతున్నారని బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు.

# ఉల్లి రైతులకు అండగా ప్రభుత్వం

- హెక్టారుకు రూ.50,000 సాయం
- కర్నూలులో 24,218 ఉల్లి రైతులకు లబ్ధి
- కిలో రూ.12కు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం
- రైతుల పట్ల చిత్తశుద్ధిని చేతల్లో చూపిస్తున్న సీఎం చంద్రబాబు
- టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనమై, రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కన్నీళ్లు తుడిచి, ఆర్థిక భరోసా కల్పించారని టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో తిక్కారెడ్డి మాట్లాడుతూ.. ఉల్లి రైతు కన్నీళ్లు తుడిచి, సాగు చేసిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ చర్యతో ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా ఆర్థిక భారం పడినా, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. కర్నూలులో ఖరీఫ్ సీజన్లో 45,278 ఎకరాల్లో ఉల్లి సాగు చేసిన 24,218 మంది రైతులు ఈ సాయం ద్వారా లబ్ధి పొందనున్నారు. ఇది మాత్రమే కాదు, కిలోకు రూ.12 చొప్పున ప్రభుత్వమే ఉల్లి కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని తిక్కారెడ్డి తెలిపారు.

### హామీలు నిలబెట్టుకుంటూ..

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకుంటూ, రైతుల అభివృద్ధికి కృషి చేస్తోంది. ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం హామీ ప్రకారం మొదటి విడతగా రూ.7,000 జమ చేసి, రూ.3,700 కోట్లు ఖర్చు చేసింది. మామిడి పంటకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు, పొగాకు రైతుల నుంచి 20 మిలియన్ కేజీలను రూ.273 కోట్లతో కొనుగోలు చేసింది. కోకో గింజలకు కిలోకు రూ.50 చెల్లించేందుకు రూ.50 కోట్లు, కాఫీ సాగు చేసే గిరిజన రైతులకు బెర్రీ బోరర్ నష్టానికి కేజీకి రూ.50, ఎకరానికి రూ.5,000 నష్టపరిహారం అందిస్తోంది. 15 నెలల్లో 90% రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పునరుద్ధరణ, భూసార పరీక్షలు, న్యూట్రిషన్స్ అందించడం, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బు జమ చేయడం, గత ప్రభుత్వం వదిలి వెళ్లిన రూ.1,670 కోట్ల బకాయిలు చెల్లించడం, యంత్ర పరికరాలకు సబ్సిడీలు, అకాల వర్షాల నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడీలు అందించడం ద్వారా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని తిక్కారెడ్డి చెప్పారు.

### చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం

రాయలసీమ రైతులను ఆదుకునే విషయంలో చంద్రబాబు చరిత్రలో ఎవరూ చేయలేని ఘనత సాధించారు. 3,800 కోట్ల రూపాయలతో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ పనులు 100 రోజుల్లో



పూర్తిచేసి నీటిని విడుదల చేసి, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, కడప ప్రాంతాల ప్రజలకు ఊరట కల్పించారు. టమాటా రైతులను ఆదుకోవడానికి పత్తికొండలో టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ ప్రారంభించనున్నారు. ఇదంతా రైతుల పట్ల చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం. మరోవైపు, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ కర్నూలు జిల్లాను ఇండస్ట్రీ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తూ, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్స్ ఉద్యోగాల కల్పన ద్వారా యువతకు భవిష్యత్తు బాటలు వేస్తున్నారని తిక్కారెడ్డి వివరించారు.

### మాటలకే పరిమితమైన జగన్

జగన్‌రెడ్డి పాలనలో ఉల్లి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధరలు కిలోకు రూ.2-4 వరకు పడిపోవడంతో రైతులు రోడ్డెక్కారు, క్వింటా ధర రూ.517కు పడిపోయి కూలీలకు కూడా గిట్టుబాటు కాని దైన్య స్థితిలో పడ్డారు. ఎన్నికల సమయంలో రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని చెప్పి, ఏమీ చేయకుండా మోసం చేశారు. 2019 నుంచి 2024 మధ్య అనేకసార్లు ధరలు పడిపోయాయి, ముఖ్యంగా 2023 డిసెంబరు నుంచి 2024 మార్చి వరకు 40% తగ్గడంతో రైతుల కష్టాలు పెరిగాయి. జగన్ మాటలకే పరిమితమై, రైతులను ముంచారు. గత టీడీపీ పాలనలో 2016లో 7,723 మంది రైతుల నుంచి 2.77 లక్షల క్వింటాళ్లు రూ.7 కోట్లతో, 2018లో 9,740 మంది నుంచి 3.48 లక్షల క్వింటాళ్లు రూ.6.45 కోట్లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని తిక్కారెడ్డి గుర్తు చేశారు.

### చిత్తశుద్ధి చేతల్లో..

రైతుల పట్ల చిత్తశుద్ధిని కూటమి ప్రభుత్వం మాటల్లో కాకుండా, చేతల్లో చూపిస్తోంది. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో భరోసా కల్పిస్తోంది. రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకుపోతోంది. జగన్ రెడ్డి హయాంలో ఉల్లి రైతులు ఎంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారో దాఖలాలు ఉన్నాయి, కానీ ఆయన రైతులను ఆదుకున్న సందర్భం ఒక్కటి కూడా లేదు. జగన్ కల్తీ మద్యం వల్ల, ఎంతో మంది ప్రాణాలను పోగొట్టుకున్నారు. మహిళల మాంగల్యాలను మంటగలిపాడు. యువతకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదు. కాని సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతులకు, యువతకు ఎంతో అండగా నిలిచిందని తిక్కారెడ్డి స్పష్టం చేశారు.

# భూమి ఆక్రమణపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- ఆన్‌లైన్‌లో భూమి రికార్డుల గందరగోళం.. సవరించాలని విజ్ఞప్తి
- వారసత్వ స్థిరాస్తుల కబ్జాకు దాడి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్ రావు, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్. రాజశేఖర్





అమరావతి (చైతన్యరథం): తిరుపతి జిల్లా గూడురు మండలం పోటుపాలెం గ్రామంలో తమ భూమిని ఆక్రమించుకునేందుకు కొందరు ప్రయత్ని స్తున్నారని ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ నేతలకు వేణుంబాక రమణారెడ్డి ఫిర్యాదు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం లో శనివారం జరిగిన పజావినతుల స్వీకరణ కార్య క్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభం పాటి రామ్మోహన్ రావు, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్‌లు ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.1889,1890,1891లలో ఎ.13.33 సెంట్ల భూమిని ఆక్రమించుకోవడానికి కొంతమంది దౌర్జన్యంగా ప్రయత్నిస్తురని ఫిర్యాదుచేశా రు. భూమికి సంబంధించి కోర్టులో కూడాతీర్పు తమ కు అనుకూలంగా వచ్చిందన్నారు. పైన తెలిపిన సర్వే నంబర్లోని తమభూమిని సర్వేచేయించి తమ భూమి తమకు ఇప్పించాలని రమణారెడ్డి అభ్యర్థించారు.

నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం బాలాయపల్లి గ్రామానికి చెందిన బండారు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తమ పూర్వీకుల నుండి కొనుగోలు చేసుకున్న 10.12 సెంట్ల భూమి బాలాయపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 290లో ఉందని తెలిపారు. అది తమ సొంత భూమి అయినప్పటికి ఆన్‌లైన్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదు అయింది. ఈ విషయం తెలియజేయడంతో మండల తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ స్థాయిలో పత్రాలు పరిశీలించి సరిచేయాలని నిర్ణయించి విజయవాడలోని రాష్ట్ర సీసీఎల్ఏ కార్యాలయానికి నివేదిక కూడా పంపారు. కానీ రికార్డులు ఇప్పటికీ సవరించలేదు. తమ భూమిని తమ పేరుతో ఆన్ లైన్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురానికి చెందిన తివారి వేణుప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రి మాధవ ప్రసాద్ మరణించగా.. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకొన్నామని తెలిపారు. సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయానికి వెళితే అక్కడి సిబ్బంది అప్లికేషన్ తీసుకోవటంలేదు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తమ తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన స్థిరాస్తులు తమకు తెలియకుండా కొందరు వ్యక్తులు.. పన్ను చెల్లింపు రసీదుల సృష్టించి వారి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకుని వారి ఇష్టానుసారంగా అమ్ముకొంటున్నారు. ఇదేమిటని అడిగితే దాడికి దిగుతున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని వేణుప్రసాద్ కోరారు.

కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం సాయినగర్ గ్రామానికి చెందిన జి గంగాలక్ష్మి విజ్ఞప్తి చేస్తూ.. సాయినగర్‌లో 5 సెంట్ల స్థలంలో డోర్ నెంబర్ 1-142 ఏ గల ఇల్లును 2015 అక్టోబర్ 21న బసినపాడు వాస్తువులు సంబూరి సాంబశివరావు వద్ద కొనుగోలు చేశానని తెలిపారు. తాను విజయవాడలో బీసీ కార్పొరేషన్ ఆఫీస్ లో స్వీపర్‌గా పనిచేస్తుంటానని, దీంతో తన ఇంటిని కబ్జా చేసేందుకు తన చెల్లి అనగాని వీరవెంకట ఆదిలక్ష్మి, ఆమె భర్త లుక్కా నాగాంజనేయులు, తన అన్న నాగపురి, అతని కుమారుడు వంశీ ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ నెల 14న సాయంత్రం ఇంటిపై దౌర్జన్యంగా దాడి చేశారు. ఆ రోజు ఇంటి వద్ద తన కుమారుడు రవిపై దాడి చేసి ఇంటి ఆవరణలోని వస్తువులను ధ్వంసం చేశారు. చుట్టుపక్కల వారు అడ్డుకోవడంతో బెదిరించి వెళ్లిపోయారు. మీ అంతు చూస్తాం..ఈ ఇంటిని ఎప్పటికైనా మేమే కబ్జా చేసుకుంటాం.. అడ్డం వస్తే నరికేస్తాం అని వారు బెదిరించారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని గంగాలక్ష్మి కోరారు.

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం జె.నాయుడుపాలెం గ్రామానికి చెందిన శ్రీరామూర్తి విజ్ఞప్తి చేస్తూ.. గుండుబాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెం.52-2 56, 57 లలోని సుమారు 2 ఎకరాల భూమిలో పదిమంది రైతులు పట్టాదారు పాస్‌బుక్‌లు పొందారని తెలిపారు. అయితే కుటుంబ తగదాల వల్ల భూమి పంపకాల్లో తేడా రావడంతో గతంలో ఉన్న తహసీల్దార్‌కి పై సర్వే నెంబర్‌లో గల భూమిని రెడ్‌మార్క్‌లో పెట్టమని కోరగా రెడ్ మార్క్ లో పెట్టారు. ఇప్పుడు తమ కుటుంబ సభ్యులు ఎలాంటి తగదాలు లేకుండా కలిసి ఉన్నాం. సర్వే నెంబర్ల రెడ్ మార్క్ తొలగించి ఆన్ లైన్‌లో నమోదు చేయాలని శ్రీరామూర్తి కోరారు.



# ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**● ఈ నెల 27 నాటికి వాయిగుండంగా బలపడేందుకు అవకాశం**



విశాఖపట్నం (చైతన్యరథం): తూర్పు మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో ఈ నెల 25వ తేదీన అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఇది ఈ నెల 27 నాటికి వాయుగుండంగా బలపడేందుకు అవకాశముందని, అనంతరం పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించి అదే రోజు ఒడిశా తీరం దాటొచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఈ నెల 23 నుంచి అక్టోబరు 2 వరకు ఉత్తర కోస్తాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని పలు వాతావరణ మోడళ్లు సూచిస్తున్నాయి. ద్రోణి ప్రభావంతో శనివారం కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

**వంతెనపై చిక్కుకున్న ప్రైవేటు బస్సు:** నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండల పరిధిలో ఎర్ర వాగు పొంగడంతో కోవెలకుంట్ల-జమ్మలమడుగు మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ రహదారిలో రూపనగుడి వద్ద ఎర్ర వాగు పొంగడంతో వంతెనపై ఒక ప్రైవేటు బస్సు వరద ఉద్ధృతిలో చిక్కుకొని పోయింది. హైదరాబాద్ నుంచి పులివెందులకు వెళ్తున్న ఈ బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వాగు ఉద్ధృతిలో బస్సు చిక్కుకొని పోయిందన్న సమాచారం అందుకున్న ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకుని సహాయక కార్యక్రమాలు ప్రారంభించారు ప్రొక్లయిన్ సహాయంతో వారిని సురక్షితంగా బయటికి తీసుకుని వచ్చారు. వీరిని రక్షించే కార్యక్రమం దాదాపు గంట పాటు సాగింది. ఎట్టకేలకు అందరూ బయటపడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులను పోలీసులు వివిధ బస్సుల్లో వారికి గమ్య స్థానాలకు చేర్చారు.

**శ్రీశైలానికి భారీ వరద:** శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టులో 2,96,588 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 3,17,889 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,542 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎనిమిది స్పిల్ వే గేట్లను 10 అడుగులు ఎత్తి 2,22,032 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 884.30 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 211.47 టీఎంసీలుగా కొనసాగుతోంది.

# విజయనగరం ఉత్సవాలకు సన్నద్ధం



విజయనగరం (చైతన్యరథం): ఉత్సవాలకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి ఆదేశించారు. ఉత్సవ ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. గత ఏడాది ఏయే కార్యక్రమాలు నిర్వహించారు? ఎంత మొత్తం నిధులు వ్యయం చేశారు వంటి అంశాలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నిధులు లభ్యతను బట్టి ఈ ఏడాది ఉత్సవాలు నిర్వహించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. క్రీడలు, సంగీత, సాంస్కృతిక, సైన్స్‌ఫెర్, కవి సమ్మేళనం, జానపద కళాప్రదర్శనలు, నాటికలు, నాటకాలు, పుష్ప ప్రదర్శన తదితర కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించాలన్నారు. ఉత్సవ జీవిత కాలసభ్యులను కూడా ఆహ్వానించి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జేసీ సేతుమాధవన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి, జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం : టీడీపీ కన్వీనర్ వీరమల్లు



ముదినేపల్లి (చైతన్యరథం): 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో భాగంగా శనివారం ముదినేపల్లి మండలంలోని అన్ని పంచాయతీల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొడాలిలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు మాట్లాడుతూ... శుభ్రత, పారిశుద్ధ్యం పర్యావరణ స్థిరత్వమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. మొక్కలు నాటి పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయించారు. ముదినేపల్లిలో ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ మొక్కలు నాటి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేశ్, యార్లగడ్డ శ్యామ్, వీఆర్వో హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం - తిరుపతి కొత్త విమాన సర్వీస్ ప్రారంభం




రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో విమాన సర్వీసులకు ఆదరణ పెరుగుతోంది. ఏపీ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దాంతోపాటు రాష్ట్రం లోపల సైతం ఇంటర్ సిటీ విమానయాన సేవలకు మంచి గిరాకీనే ఉంది. ఈ క్రమంలోనే రాష్ట్రానికి పలు అవసరాల దృష్ట్యా వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పలు విధాలుగా అభివృద్ధి చేస్తుంది కూటమి ప్రభుత్వం. మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పర్యటక ప్రాంతాలకు పక్క రాష్ట్రాల నుంచి ఎక్కువగా వస్తారు. అంతేకాకుండా పవిత్రమైన తిరుమల దేవస్థానానికి శ్రీనివాసుని దర్శించుకునేందుకు దేశ - విదేశాల నుంచి భక్తులు ఇక్కడకు వస్తారు. అయితే వారి కోసం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి విమానయాన సేవలు ఇప్పటికే అందుబాటులో ఉన్న సంగతి తెలిసింది. ఇప్పుడు కొత్తగా రాజమహేంద్రవరం నుంచి కూడా తిరుపతికి విమాన సర్వీసు అందుబాటులోకి రానుంది. ఈ దిశగా అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహనాయుడు స్పష్టం చేశారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్




విజయనగరం (చైతన్యరథం): జిల్లా వ్యాప్తంగా శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గంట్యాడ మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి కొండపల్లి కోరారు. కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు ఉద్యోగులు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. మండలాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అదేవిధంగా విజయనగరం జిల్లా కేంద్రంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులందరికీ స్వచ్ఛమైన జీవితం



జగ్గంపేట (చైతన్యరథం): పారిశుద్ధ్య కార్మికులందరికీ స్వచ్ఛమైన జీవితాన్ని ఇవ్వాలనేదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తితిదే పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం జడ్ రాగంపేట సీహెచ్సీ, గండేపల్లి పీహెచ్సీ వద్ద స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సుమారు 120మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, నిర్వహించారు. అనంతరం వారిన సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్య రుగ్మతలను గుర్తించి నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సమాజంలో అతి క్లిష్టమైన పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను గౌరవించి, సన్మానించాలని సీఎం చంద్రబాబు తెలిపారన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లు, నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్సీ సూపరింటెండెంట్ ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి సీపీ రాధకృష్ణన్‌కు విజయవాడ ఉత్సవ్ ఆహ్వానం

**●ఆహ్వాన పత్రిక అందజేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేనిశివనాథ్**



ఢిల్లీ (చైతన్యరథం): విజయవాడ నగర పర్యాటక, సాంస్కృతి, చారిత్రక, అధ్యాత్మిక వైభవాన్ని దేశ వ్యాప్తంగా చాటి చెప్పేందుకు నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌కు ఉపరాష్ట్రపతి సీపీ రాధ కృష్ణన్‌ను కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ హరీష్ బాలయోగి, రాజ్య సభ్య ఎంపీ సానా సతీష్‌లతో కలిసి విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు, ఎంపీ కేశినేని శివనాథ్ ఆహ్వానించారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధకృష్ణన్‌ను శనివారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధకృష్ణన్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఎంపీ కేశినేని శివనాథ్ సత్కరించారు. విజయవాడ ఉత్సవ్‌కి విచ్చేయాల్సిందిగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధకృష్ణన్‌ను ఆహ్వానించారు. అలాగే ఉపరాష్ట్రపతి సీపీ రాధకృష్ణన్‌కు రాష్ట్ర పర్యాటక శాఖ సహకారంతో, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవ్ మహోత్సవం జరుగుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. విజయవాడ సాంస్కృతిక విలువలను ప్రోత్సహిస్తూ, స్థానిక సంప్రదాయాల వైభవాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేయడం ఈ ఉత్సవ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గాన్నీ కలుపుకుంటూ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయాల ప్రతీకగా నిలిచే విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి తప్పనిసరిగా వస్తానని ఉపరాష్ట్రపతి సీపీ రాధకృష్ణన్ చెప్పినట్లు ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు.

# వరల్డ్ బిగ్గెస్ట్ కార్నివల్ విజయవాడ ఉత్సవ్

**●నగర ప్రజలకు సరికొత్త వేడుక... భవానీపురంలో అలరించిన ఫ్లాష్ మాబ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఉత్సవ్ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. పదకొండు రోజులు పాటు జరిగే ఈ విజయవాడ ఉత్సవ్ వరల్డ్ బిగ్గెస్ట్ కార్నివల్‌గా జరగనుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ అన్నారు. సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న విజయవాడ ఉత్సవ్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఫ్లాష్ మాబ్ కార్యక్రమం శనివారం పశ్చిమ నియోజకవర్గం భవానీపురంలోని స్వాతి థియేటర్ సెంటర్‌లో జరిగింది. ఈ ఫ్లాష్ మాబ్ కార్యక్రమం ఆ ప్రాంతవాసుల్లో జోష్ నింపింది. కొంతమంది మహిళలు యువతతో కలిసి ఫ్లాష్ మాబ్‌లో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ... విజయవాడ ఉత్సవ్‌లో కూచిపూడి నృత్యాలు, డ్రోన్ షో, ఫుడ్ స్టాల్స్, పద్య నాటికలు, తోలు బొమ్మలాటతో పాటు ఎన్నో కార్యక్రమాలు కనువిందు చేయనున్నారు.. విజయవాడ నగరాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా, సాంస్కృతిక కేంద్రం ప్రోత్సహించటమే లక్ష్యంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబ సౌభాగ్యం : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ ఇంట సౌభాగ్యం వెల్లివిరుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక బీఆర్ స్టేడియం పక్కన ఉన్న పీహెచ్ సీలో ఎమ్మెల్యే నసీర్ మొక్కలు నాటారు. ఇంటిలో చివరిగా తన ఆరోగ్యం గురించి ఆలోచించేది మహిళలేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలంటే మొక్కలు నాటడమే మార్గమని స్పష్టం చేశారు. మొక్కలు నాటడమే కాదని, పరిరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని చెప్పారు. తల్లిదండ్రులు చిన్నవయసు నుంచే పిల్లలకు మొక్కల ప్రాధాన్యతను తెలియజేయాలని, అప్పుడే వారు బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్నారని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవు

**●అభివృద్ధి కార్యక్రమాల్లో కూటమి నాయకులు భాగస్వాములు కావాలి : యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వ అధికారుల అలసత్వాన్ని సహించేది లేదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు. శనివారం ఉదయం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు ఇతర సిబ్బందిని సన్మానించి వారికి ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను, దాతల సమకూర్చిన దుస్తులు, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వంతో చర్చించి పలు కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు అనుమతులు తీసుకు వస్తే పలు కారణాలవల్ల అవి ఆగిపోవడం బాధాకరమన్నారు. వీటిలో భూమి కొరత కారణంగా ట్రిబుల్ ఐటీ ఏర్పాటుకు ఆటంకం కలిగిందని, రామవరప్పాడులో రూ.70 లక్షల ఖర్చుతో భవనం నిర్మించేందుకు రామోజీ ఫౌండేషన్ ముందుకు రాగా ఇక్కడ రాజకీయ కారణాలతో వెనకడుగు పడిందన్నారు. ఇదే గ్రామంలో 32 కెవి సబ్ స్టేషన్ల రెండు మంజూరు చేయించగా ప్రభుత్వ భూములు కొరత కారణంగా అవి నిర్మాణానికి నోచుకోలేదని, రూ.6 కోట్ల ఖర్చుతో ఎనికెపాడులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి తాను అనుమతులు తీసుకొస్తే అదీ కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సూపరిపాలన కార్యక్రమం సందర్భంగా 37 గ్రామాలు తిరిగిన తాను పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా కొన్నిచోట్ల అధికారులు ఆశించిన స్థాయిలో పనులు చేయటం లేదని అధికారుల తిరుపై యార్లగడ్డ మండిపడ్డారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నాయకులు, కార్యకర్తలు తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కూటమి నాయకులపై ఉందని హితబోధ చేశారు. నిడమానూరు, రామవరప్పాడు, నున్న, అంబాపురం గ్రామాల్లో గ్రామానికి ఒకటి చొప్పున క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయాలని 20 రోజుల్లో వాటిని సిద్ధం చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉంచాలని అధికారులు ఆదేశించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తాను ప్రభుత్వం నుంచి గాని లేదా పరిశ్రమల సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి గాని నిధులు తీసుకొస్తానని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. నిడమానూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు ముందుకు రావాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): కలెక్టరేట్ వద్ద స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... "స్వచ్ఛత హీ సేవా హీ" కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని చెప్పారు. "మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ, దైనందిన పరిశుభ్రత మన అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమౌతుందన్నారు. అధికారుల నిబద్ధత, ప్రజల అవగాహన, మా కృషి కలిస్తేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది. దీనికి కావలసిన నిధులు, సదుపాయాలు ప్రభుత్వం సమకూర్చాలని కోరుతున్నాం. ఇటువంటి మంచి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి మీడియా మిత్రులు, ప్రజలు అందరూ కలిసివస్తే మాత్రమే శాశ్వత మార్పు సాధ్యమవుతుంది" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# కష్టపడే వారికి టీడీపీ అండగా ఉంటుంది

**●రేరా పదవికి డీఎస్ఆర్ అర్హులు**

**●డిఎస్ఆర్ సన్మాన కార్యక్రమంలో పెమ్మసాని**



గుంటూరు (చైతన్యరథం): "నీతి నిజాయితీలతో కష్టపడే వారిని కూటమి ప్రభుత్వం ఎప్పుడు గుర్తిస్తుంది. వివేకవంతుడు, వివాదరహితులైన శ్రీనివాస్ ఇరారా పదవికి అర్హులు." అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తారని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఆయన చక్కగా స్పందిస్తారని తెలిపారు. 2016లో స్థాపితమైన రేరా సంస్థ రియాల్టర్స్, బిల్డింగ్లు, అపార్ట్మెంట్లలోని సమస్యలకు ప్రాక్టికల్ పరిష్కారాలు అందిస్తుందని వివరించారు. ప్రభుత్వ పాలసీలు, ఐఏఎస్ నిర్ణయాలు గ్రౌండ్ రియాలిటీలో అమలు చేయడంలో సమస్యలు వచ్చినప్పుడు, స్టేక్ హోల్డర్స్‌తో కలిసి పరిష్కారం చూపించడం మాత్రమే న్యాయం అని చెప్పారు. చిలకలూరిపేట పులి పుల్లారావుకి మరియు ఇతర అతిథులకు ఈ సందర్భంగా పెమ్మసాని కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నక్కా



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నియోజకవర్గం అయిదు మండలాల గ్రామాలకు చెందిన 15 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. చికిత్స కోసం ఖర్చు చేసిన బిల్లులను నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కు రూపంలో 15 మందికి మొత్తం రూ.10,10,227 మంజూరు చేశారు. మంజూరైన మొత్తాన్ని వారికి, వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందజేశారు.



# గుంటూరులో సంక్షేమ వసతి గృహాన్ని ప్రారంభించిన టీడీపీ నేతలు

గుంటూరు (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో బి.ఆర్ స్టేడియం వద్ద జరిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సాంఘిక సంక్షేమ వసతి గృహం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో ఉత్సాహంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛభారత్

## పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు




కుప్పం, చైతన్యరథం): కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాలలో శనివారం జరిగిన "స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది ప్రతి పౌరుడి మౌలిక బాధ్యత అని, "స్వచ్ఛత లేకుండా ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యం కాదు" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని, తమ ఇళ్ల నుంచి వీధుల దాకా పరిశుభ్రతను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. లికళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి కాలేజ్ పరిసరాల్లో 300 మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు చూపిన ఉత్సాహాన్ని వైస్ చైర్మన్ అభినందించారు. పరిశుభ్రమైన వాతావరణంతో పాటు పచ్చదనం పెంపొందించుకోవడం కూడా సమాజం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, యువతలో అవగాహన పెంపొందించడం అత్యంత ముఖ్యమని, వారు స్వచ్ఛతను అలవాటు చేసుకుంటే భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం అందిస్తామని తెలిపారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు నిర్వహించిన శుభ్రతా కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించి, అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెస్కో చైర్మన్ ప్రతాప్ మున్సిపల్ చైర్మన్ స్వల్ప రాజ్ , మున్సిపాలిటీ అధ్యక్షులు వెంకటేష్, కుప్పం అధ్యక్షులు రాజగోపాల్ గుడిపల్లి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కడ సభ్యులు రాజ్ కుమార్ గారు ఎక్స్ ఎంపీపీ డాక్టర్ వెంకటేశ్వర క్లస్టర్ ఇంచార్జిలు వేణు, గిరి స్థానిక ప్రజలు, మున్సిపల్ అధికారులు, పోలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విశేషంగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిరు ఉద్యోగులను ఆదుకోవాల్సిన బాధ్య ˊ అందరి ది

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్‌లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



వింజమూరు, (చైతన్యరథం): చిరు ఉద్యోగులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం వింజమూరు పంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన, స్వస్త్ నారీ సశక్త్ పరివార్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. చిరు ఉద్యోగులు చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్నారని, వారికి ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం స్కానింగ్ రూమ్‌ను పరిశీలించారు. అంతకుముందు ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ మురళి ఎమ్మెల్యే సురేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లగొండ సృజన, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, పంచాయతీ కార్యదర్శి, రామారావు, సొసైటీ డైరెక్టర్ గని శ్రీనివాసులు, కటకం ప్రసన్న కుమార్, జనసేన మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ, బిజెపి మండల కన్వీనర్ డేగా మధు యాదవ్, అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగ విద్యార్థుల కలల సాకారానికి కృషి

## పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్



పూతలపట్టు, (చైతన్యరథం): దివ్యాంగుల విద్యార్థుల కలల సాకారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పూతలపట్టు శాసనసభ్యుడు మురళీమోహన్ పేర్కొన్నారు. శనివారం తవణంపల్లె మండల కేంద్రంలో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో తవణంపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో పూతలపట్టు నియోజకవర్గ స్థాయి మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరానికి పూతలపట్టు, బంగారుపాళ్యం, ఐరాల, తవణంపల్లి, యాదమరి మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు హాజరయ్యారు. నడవలేని పిల్లలు, వినికిడి లోపం ఉన్న విద్యార్థులు, చూపు సమస్యలు గల వారు, బుద్ధిమాంద్యం గల పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు వైద్యులు అందించారు. ప్రతి దివ్యాంగ విద్యార్థి కల సాకారం అయ్యే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, క్లస్టర్ ఇంఛార్జ్ సునీల్ చౌదరి, మాజీ మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, నాయకులు ప్రవీణ్ కుమార్, పట్నం గోపి, తవణంపల్లె మండల విద్యాశాఖ అధికారులు హేమలత, మోహన్ రెడ్డి, వైద్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షం బాధిత ప్రాంతాల్లో మంత్రి మండిపల్లి పర్యటన



రాయచోటి, (చైతన్యరథం): రాయచోటిలో వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం రాత్రి భారీ వర్షాల కారణంగా గల్లంతైన బాలిక యామిని కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. అదే విధంగా ఎస్ఎస్ పురంలో మృత్యువాతపడిన ముగ్గురు కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. అదనంగా మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా తక్షణ సహాయం కోసం రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. అధికారిక కార్యక్రమాలు రద్దు చేసుకుని హుటాహుటిన రాయచోటి చేరుకుని బాధితులను పరామర్శించారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికారిక యంత్రాంగం ఎల్లప్పుడూ జాగ్రత్తగా పనిచేయాలని మంత్రి మండిపల్లి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఆర్డీవో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సందడి... సందడిగా స్వచ్ఛ్‌ఆంధ్ర స్వర్ణాంధ్ర

## పాల్గొన్న మంత్రి డోలా, కలెక్టర్ రాజాబాబు

టంగుటూరు, (చైతన్యరథం): కొండపి నియోజకవర్గం, టంగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీకాలనీ లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి రాజాబాబు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### యర్రగొండపాలెంలో .....

**యర్రగొండపాలెం:** పట్టణంలోని బాలికల మినీ గురుకులం పాఠశాల, బాలుర గురుకుల పాఠశాలలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. అనంతరం పాఠశాల గ్రౌండ్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను డోజర్‌తో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి, తమ గ్రామాలను చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు...

### నెల్లూరులో....

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు 47, 48 డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో 47వ డివిజన్‌లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించారు.



కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, అధ్యక్షులు ఇ.చెంగయ్య, ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల భాస్కర్, ఉపాధ్యక్షుడు మునిశేఖర్, శానిటేషన్ మోసెస్ పర్యవేక్షణలో పొలిటికల్ టీం, మహాశక్తి టీం, కూటమీ నాయకులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. స్వయంగా ధర్మవరం సుబ్బారావు పూడికతీత పనులు చేపట్టారు. అనంతరం మట్టి ఎత్తి శ్రమదానం చేశారు.

ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారావు పారిశుద్ధ్య కార్మికులతో వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నెలల తరబడి జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించాల్సి వస్తోందని వాపోయారు. గ్లౌజులు, మాస్కులు, బూట్లు వంటి వ్యక్తిగత రక్షణ పరికరాలు లేక అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. కరోనా సమయంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా పనిచేసి ప్రాణాలు కోల్పోయిన వారికి సరైన పరిహారం అందలేదని వారు ఆరోపించారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని సుబ్బారావు హామీ ఇచ్చారు.



ఒంగోలు నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లోక కల్యాణ మేళా కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు, వీధి వ్యాపారస్థులకు డిజిటల్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధనరావు

# ఉత్సాహంగా స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర



బనగానపల్లె, (చైతన్యరథం): నియోజకవర్గం ఇల్లూరు కొత్తపేటలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఇల్లూరు కొత్తపేట గ్రామంలో విద్యార్థులు, స్థానిక ప్రజలు, అధికారులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో "మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు విద్యార్థులు నినాదాలు చేశారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతీ 3 వ శనివారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, అధికారులు స్వచ్ఛందగా పాల్గొనడం ఆనందకరమన్నారు. ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రాన్ని మార్చాలన్న ఆలోచనలో భాగంగా.. బనగానపల్లెను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు కంకణం కట్టుకుని పనిచేస్తున్నామన్నారు. మన ఇంటిని, గ్రామాన్ని, చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విషయంలో విద్యార్థులు తమ తల్లిదండ్రుల్లో సైతం అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, మొక్కలు నాటే కార్యక్రమంలో సైతం విద్యార్థులు సహకారం కావాలన్నారు. విద్యార్థులు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన గురించి అడుగుతారు తప్ప.. మొక్కలు నాటి పర్యావరణం కాపాడుకుందామని ఎందుకు చెప్పరని మంత్రి ప్రశ్నించారు.

### మడకశిరలో...

**మడకశిర:** నియోజకవర్గం, రోళ్ల మండలంలో శనివారం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు పాల్గొన్నారు. పరిసరాలను చీపురుతో శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పారిశుధ్యం, పర్యావరణం పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను బాధ్యతగా నాటాలని, దానిని పెంచాలని సూచించారు. పర్యావరణాన్ని మనం రక్షిస్తే...పర్యావరణం మనల్ని రక్షిస్తుందని తెలిపారు. ప్రకృతికి మనం ఏం ఇస్తే అది తిరిగి ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగిల్ విండో చైర్మన్ దాసిరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పారిశుధ్య సిబ్బంది పెద్దఎత్తున ప్గాల్గొన్నారు.

### డోన్‌లో....

**డోన్:** పట్టణంలోని గాంధీచౌక్ వద్ద "గ్రీన్ ఏపీ" కార్యక్రమంలో డోన్ శాసనసభ్యుడు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన ప్రజా సంక్షేమ పథకాలలో ఒకటి అన్నారు. ప్రజలలో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచడం, శుభ్రమైన




వాతావరణాన్ని సృష్టించడం, ముందు తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. పరిశుభ్రత ఒక్క ప్రభుత్వ బాధ్యత కాకుండా ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గృహాల నుంచి వీధుల వరకు ప్రతి స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా మాత్రమే మన సమాజం ఆరోగ్యవంతమైనదిగా అవుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" వంటి పథకాలు రాష్ట్రంలో పరిశుభ్రతను మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణను కూడా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ముఖ్యంగా "గ్రీన్ ఏపీ" థీమ్ కింద చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను పచ్చదనంతో నింపాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోందన్నారు. ప్రతి పౌరుడు గ్రీన్ ఏపీలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఒక్కొక్కరు ఒక చెట్టు నాటితే భవిష్యత్ తరాలకు శ్వాసకోసం కావలసిన ఆక్సిజన్ సమృద్ధిగా లభిస్తుంది, పచ్చదనం పెంపొందించడమే కాదు, చెట్లను సంరక్షించడం కూడా మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్,ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు, మెప్మా సభ్యులు, తదిరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రమైన రాయదుర్గం కోసం కలసి పనిచేద్దాం

### పట్టణ ప్రజలకు శాసనసభ్యుడు కాలవ శ్రీనివాసులు పిలుపు

రాయదుర్గం, (చైతన్యరథం): రాయదుర్గం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ పని చేయడానికి కలసి రావాలని పట్టణ ప్రజలకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం పట్టణంలోని 15వ వార్డు లో శనివారం ఆయన స్వచ్ఛతహి సేవ స్వచ్ఛోస్తావ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రతకు ఆధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్కు నిషేధించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, భారీ ఎత్తున మొక్కలు పెంపకం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి మోడీ జన్మదినం సందర్భంగాఅక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి వరకు పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత పనులు విరివిగా చేపట్టాల్సి ఉందన్నారు. రాయదుర్గం పుర పౌరులు, స్వచ్ఛంద సేవకులు, నాయకులు, కౌన్సిలర్లు ఎవరికి వారు బాధ్యత తీసుకుని ప్రజలను చైతన్యపరుస్తు అందరి భాగస్వాముతో రాయదుర్గాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కలసి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుండి అక్టోబర్ రెండు వరకు మనమంతా కలసి పనిచేసిన తరువాత పట్టణ పరిశుభ్రతలో ఏ విధమైన మార్పు తీసుకురాగలిగామన్నది అంచనా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం శ్రీనివాసులు పోరాళ్ల పురుషోత్తం, గాజుల వెంకటేశులు, బండి భారతి, ప్రశాంతి, కడ్డిపూడి మహబూబ్ బాషా,సంపత్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.





# చిత్రావతి జలాలకు పూజలు

### పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సిందూర, మాజీమంత్రి రఘునాథరెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి చిత్రావతి నదిప్రవాహ తీరును ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి పరిశీలించారు. ఎనుములపల్లి చెరువు మరువలో పారుతున్న జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిత్రావతి రోడ్డులో పుడా పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి ఉత్సవాల నాటికి ఈ అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్‌కు ఎమ్మెల్యే సూచించారు.

# అధైర్య పడవద్దు.. అండగా ఉంటా!

### మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా

పుట్టపర్తి, (చైతన్యరథం): అనారోగ్య సమస్యలతో పాటు ఇరువర్గాలు మధ్య చోటు చేసుకున్న ఘర్షణలతో తీవ్రంగా గాయపడి అనంతపురం ప్రభుత్వ



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన పలువురిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. పుట్టపర్తి నియోజవర్గం బుక్కపట్నం మండలం కొత్తకోట పంచాయతీ చెందిన రామచంద్ర నల్లమాడ మండలం సానేవారిపల్లి చెందిన ఆనంద్ ,నియోజకవర్గానికి చెందిన పలువురు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వద్దకు మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి వెళ్ళి పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య వివరాలను స్థానికంగా ఉన్న వైద్యులతో మాజీ మంత్రి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సలహా మేరకు సకాలంలో మెడిసిన్స్ వాడి త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితాన్ని గడపాలని వైద్య చికిత్స పొందుతున్న బాధితులకు సూచించారు.

## కాలేయ బాధితుడికి ఎమ్మెల్యే కందుల పరామర్శ

### చికిత్సకు లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేత

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామానికి చెందిన ముక్కామల రామసుబ్బారెడ్డి కాలేయ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నగరంలోని నానక్ రామగూడ లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స అవసరమని డాక్టర్లు చెప్పగా వారి ఆర్థిక పరిస్థితి బాగా లేక మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి సీఎం సహాయ నిధికి లెటర్ ఆఫ్ క్రెడిట్‌కు ప్రతిపాదనలు పంపారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 లక్షల రూపాయలు మంజూరు చేసింది. శనివారం ఎమ్మెల్యే నారాయణనరెడ్డి స్వయంగా హైదరాబాద్‌లోని స్టార్ ఆసుపత్రికి వెళ్లి పేషెంట్‌ను పరామర్శించి ప్రభుత్వం మంజూరు చేసిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను అందజేశారు.

## దర్శిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర



దర్శి, (చైతన్యరథం): స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం దర్శి పట్టణం, 18వ వార్డ్ లోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రతిజ్ఞ చేయించారు. వారితో పాటు మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి సొసైటీ చైర్మన్ కలువకొలను చంద్రశేఖర్, దర్శి మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, పాఠశాల హెడ్ మాస్టర్ షేక్ ఖాదర్ మస్తాన్, అధ్యాపకులు ఉన్నారు.





## హెూటల్లో ఐసిస్‌కు బాంబుల తయారీ

**నిఘాలో పట్టుబడిన ఉగ్రవాద మద్దతుదారులు**

హెూటల్ పేరుతో ఐసిస్ ఉగ్రవాదుల కోసం బాంబులు. ఇతర పేలుడు పదార్థాలు తయారు చేస్తున్న విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాంచీలోని ఓ మారుమూల ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని హెూటల్‌గా నడుపుతున్నారు. పైకి హెూటల్‌గా చెప్పుకుంటున్నప్పటికీ అందులోని భూగర్భ గదుల్లో ఉగ్రవాదుల కోసం బాంబులు తయారు చేస్తున్నట్లు సమాచారం అందింది. హెూటల్లో పని చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం కోసం సిద్ధమవుతున్న ఆషర్ డానిష్ అనే విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొన్నేళ్లుగా రహస్యంగా బాంబులు తయారు చేస్తూ ఉగ్ర ముఠాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని పలువురు రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడానికి ఈ ఉగ్రముఠా ప్రణాళికలు రచించినట్లు పోలీసులు వెల్లడించారు. డానిష్ గది నుంచి గన్‌పౌడర్, బాంబులు, పెద్ద మొత్తంలో పొటాషియం నైట్రేట్, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరికీ అనుమానం రాకుండా ఈ పేలుడు పదార్థాలను స్థానికంగా ఉన్న సువర్ణరేఖ నదిలో పేల్చి పరీక్షించేవారని అధికారులు వెల్లడించారు. కేవలం బాంబులు తయారు చేయడమే కాకుండా డానిష్ మరికొంతమంది ఉగ్ర మద్దతుదారులు స్థానికంగా ఉన్న యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. సిగ్నల్ యాప్ ద్వారా ఐసిస్ ఉగ్రవాదులతో వీరు నిరంతరం టచ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. రాంచీలోని ఇస్లామ్‌నగర్‌లో ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన ఐసిస్ అనుమానిత ఉగ్రవాది అజార్‌తో డానిష్కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇప్పటివరకు 8 మంది అనుమానిత ఉగ్రవాదులను పట్టుకున్నామని, వారిని విచారిస్తున్నామని తెలిపారు.

## ఉదంపూర్‌లో ఎదురుకాల్పులు

**ఆర్మీ వలలో నలుగురు తీవ్రవాదులు**



జమ్మూకశ్మీర్‌లో ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఉదంపూర్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో నలుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికలు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో ఆర్మీ, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఉధంపూర్‌లోని దుదు బసంత్‌గడ్ పర్వతప్రాంతాల్లో భద్రతాబలగాలు గాలింపు చర్యలుచేపట్టగా అక్కడ ముగ్గురు, నలుగురు ఉగ్ర వాదులు ఉన్నట్లు గుర్తించారు.వారిని చుట్టుముట్టి ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. భద్రతా బలగాలను చూసిన ఉగ్రవాదులు కాల్పులు జరపగా.. ఓఆర్మీ జవాను గాయపడ్డారు. ఆయనను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఉదంపూర్‌లో చిక్కిన ఉగ్రవాదులను జైషే మహ్మద్ ముఠాకు చెందిన వారిగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. అంతకు ముందు, కిక్వాడ్‌లోనూ ఎన్ కౌంటర్ జరుగుతున్నట్లు వార్తలు రాగా.. ఆతర్వాత ఆర్మీ వర్గాలు దీనిపై స్పష్టత నిచ్చాయి. ప్రస్తుతానికి కేవలం ఉదంపూర్‌లో మాత్రమే ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయని తెలిపాయి.

# విదేశీ మోజే మనకు ప్రధాన శత్రువు

## ప్రధాని మోదీ వెల్లడి



ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరన్నారు. కానీ విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను ఫణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశంలో నౌకల తయారీపై దృష్టి పెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నామన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# నటుడు విజయ్ నోట ఎల్టీటీఈ మాట

**రాజకీయాల్లో మింగుడుపడని వ్యవహారం**

**డీఎంకేకీ చురుక**



తమిళ నటుడు, తమిళ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ శ్రీలంక తమిళుల అంశాన్ని లేవనెత్తారు. వారికి ఎల్టీటీఈ ప్రభాకరన్ ప్రేమ చూపించాడని అన్నారు. నాగపట్టణంలో కార్యకర్తలతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈలం తమిళులు శ్రీలంకలో ఉన్నా, ప్రపంచంలో మరేచోట ఉన్నా, గొప్ప నాయకుడిని కోల్పోయి బాధపడుతున్నారు. వారికోసం మన గళాన్ని వినిపించాల్సిన అవసరం ఉంది" అని విజయ్ అన్నారు. ఎల్టీటీఈ ప్రభాకరన్‌గా గుర్తింపు పొందిన వేలుపిళ్లై ప్రభాకరన్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీలంక తమిళులకు అనుకూలంగా విజయ్ మాట్లాడటం ఇదే తొలిసారి కాదు. 2008లో ఆ దేశంలో తమిళల హత్యకు నిరసనగా చెన్నైలో జరిగిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల వేళ.. తమిళనాడు రాజకీయాల్లో ఈ అంశం కూడా వినిపిస్తుంటుంది. ఆ రాష్ట్రంలో మరీ ముఖ్యంగా నాగపట్టణంలోని మత్స్యకారుల్లో ఇదొక భావోద్వేగపూరిత అంశం.. "మత్స్యకారుల సమస్య గురించి సుదీర్ఘ లేఖ రాసి, ఆపై మౌనంగా ఉండే డీఎంకే ప్రభుత్వం లాంటి వాళ్లం మేము కాదు. వారి సమస్యకు పరిష్కారం కనుగొనడం మా కీలక అజెండాలలో ఒకటి. మన జాలర్లపై శ్రీలంక నావికా దళ దాడులకు గల కారణాలు, పరిష్కారాలపై నేను మదురై సమావేశంలో మాట్లాడాను. వారికి అండగా నిలబడటం మా కర్తవ్యం" అని పేర్కొన్నారు. ఇదిలాఉంటే.. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని 1991 మే 21న చెన్నైకి సమీపంలోని శ్రీ పెరంబుదూరు వద్ద ఎల్‌టీటీఈ ఈ బృందం మానవ బాంబు ప్రయోగించి హతమార్చింది. రాజీవ్‌ంధీ హత్యకు కుట్రచేసి, అమలు చేసిన ప్రభాకరన్‌ను విజయ్ ప్రశంసించడం చర్చనీయాంశంగా మారింది.

### అంతర్జాతీయ వేదికపై

# పాకిస్థాన్‌కు భారత్ షాక్

**దాయాది దేశానికి గూబ పగిలింది**



అంతర్జాతీయ వేదికపై భారత్‌పై నిందలు వేయాలని ప్రయత్నించిన పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో సింధు జలాల అంశాన్ని ప్రస్తావించిన దాయాది దేశానికి భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. జెనీవాలో ఐరాస మానవ హక్కుల మండలి సమావేశం జరిగింది. ఇందులో భారత్ జల వనరులను ఆయుధంగా మారుస్తోందని పాక్ దౌత్యవేత్త అబ్బాస్ సర్వస్ ఆరోపించారు. దీనికి భారత దౌత్యవేత్త అనుపమ సింగ్ గట్టిగా బదులిచ్చారు. కౌన్సిల్ కార్యకలాపాలను రాజకీయం చేయడానికి పాక్ ప్రతినిధి బృందం ఉద్దేశపూర్వకంగా, నిరంతరం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు వేదిక సమగ్రతను దెబ్బతీస్తున్నాయన్నారు. 1960లో సోదరభావం, స్నేహపూర్వకమైన సంబంధాలు అనే ప్రాతిపదికన సింధు జలాల ఒప్పందం జరిగిందని అనుపమ పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఆ దేశం ఉద్దేశపూర్వకంగా ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్నారు. కౌన్సిల్ సమావేశం ఉద్దేశాల నుంచి దృష్టిని మళ్లించేందుకు పాక్ ఇలాంటి అంశాలు లేవనెత్తుతుందన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఆ దేశం.. ఒప్పందాల గురించి ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# 571 ఏళ్ళుగా ఒకే వేదికపై దుర్గాపూజ

**ఘోషాల్ జమిందార్ల కుటుంబం ఘనత**



పశ్చిమబెంగాల్ లోని హుగ్లీ జిల్లా కోన నగర్‌కు చెందిన ఘోషాల్ జమీందార్ల కుటుంబం 571ఏళ్లుగా ఒకే ప్రాంగ ణంలో దుర్గాపూజ నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుకుంటోంది. 1454లో దిల్లీ సుల్తానుల కాలంలో ఘోషాల్ కుటుంబం జమీందారీ హక్కులు పొందింది. అప్పటి నుంచీ తమ ఇంటి ప్రాంగణంలో "దుర్గాపూజ" నిర్వహిస్తోంది. అయితే ఈ పూజ కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాలేదు.

సామాజిక సందే శాన్నిచ్చే కార్యక్రమం నిర్వహించడం కూడా సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఈసారి బెంగాలీ భాషపట్ల గౌరవం,గుర్తింపు అనేఅంశం ఇతివృత్తంగా ప్రత్యేక వేడుక నిర్వహిస్తున్నట్లు ఘోషాల్ కుటుంబానికి చెందిన అశుతోష్ ఘోషాల్ తెలిపారు.

# మాకు నిపుణులే కావాలి

## హెచ్-1బి వీసాల ఫీజులపై ట్రంప్




అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలుగంటున్న భారతీయుల నెత్తిన డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో పిడుగు వేసింది. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించారు. దేశ భద్రతను దృష్టిలో పెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ చర్యను టెక్ పరిశ్రమ వ్యతిరేకించబోదని చెప్పారు. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. కొత్త హెచ్-1బీ వీసా విధానం భారత్‌తోపాటు, చైనాపైనా తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నిర్ణయం నేటినుంచి అమల్లోకి వస్తుంది. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసాను తీసుకొచ్చారు. యూఎస్ లోని టెక్నాలజీ కంపెనీలు విదేశీ నిపుణుల కోసం ఇవి జారీ చేస్తాయి. హెచ్-1బీ వీసాదారుల్లో ఇండియా 71శాతం వాటా కలిగిఉండగా, చైనా 11.7 శాతం వాటా కలిగిఉంది. వీటిని మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. తాజాగా విధించిన ఫీజుతో తీవ్రస్థాయిలో ఆర్థికభారం పడనుంది. తక్షణమే దీని ప్రభావం 60వేల మంది భారతీయులపై పడనుంది. దాంతో వార్షిక భారం ఆరు బిలియన్ల డాలర్లు (రూ.53వేల కోట్లు)గా ఉండనుంది. అది పూర్తిస్థాయిలో చూసుకుంటే ఆ మొత్తం రూ.1.8 లక్షల కోట్లకు చేరనుంది. ఇక వ్యక్తిగతంగా చూసుకుంటే.. ఆ భారం మోయలేనంతగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో ఒక మధ్యస్థాయి ఇంజినీర్ ఏడాదికి 1,20,000 డాలర్లు సంపాదిస్తే.. అందులో లక్ష డాలర్లు వీసా ఫీజు అంటే.. 80 శాతం జీతం అక్కడే పోతుంది. దీనివల్ల అత్యధిక స్థాయిలో వేతనం పొందేవారు వినా మిగిలినవారు యూఎస్ వలస వెళ్లడం పెనుభారమే అవుతుంది. చాలా సందర్భాలలో కంపెనీలే ఈ వీసా ఛార్జీలను భరిస్తాయి. ఈ పరిస్థితుల్లో కంపెనీలు విదేశీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకునేందుకు మొగ్గుచూపకపోవచ్చు. ఇక, అమెరికాలో మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తిచేసిన తర్వాత హెచ్-1బీ వీసాలకు మారే కమ్యూనిటీలో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పుడు ఈ పిడుగులాంటి వార్త వారి కెరీర్ అవకాశాలకు భారీగా గండి కొట్టనుంది.

## భారత్‌తో యుద్ధంవస్తే..

# సీన్‌లోకి సౌదీ దిగుతుంది!

### పాక్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ టెంపర్ వ్యాఖ్యలు



పాకిస్థాన్- సౌదీ అరేబియాల మధ్య ఇటీవలే రక్షణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఒప్పందంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో సౌదీ అండగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడారు. పాక్- భారత్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు సౌదీ దళాలు మీకు తోడుగా నిలబడతాయా? అన్న ప్రశ్నకు 'కచ్చితంగా.. అందులో ఎలాంటి సందేహం లేదు' అని బదులిచ్చారు. 'పాక్, సౌదీ ఏ దేశాన్ని దురాక్రమణదారుగా పేర్కొనలేదు. ఈ ఒప్పందం కేవలం ఇరువైపుల ఒక రక్షణగోడ లాంటిది. ఇరుదేశాల్లో దేనిమీదైనా.. మరో దేశం దురాక్రమణకు పాల్పడితే సంయుక్తంగా కలిసి పరిష్కరించుకుంటాం. ఈ ఒప్పందం దురుద్దేశంతో చేసుకున్నది కాదు. కానీ, ఎవరైనా తమను బెదిరించాలని చూసినప్పుడు కూడా ఇది అమల్లోకి వస్తుంది' అని ఆసిఫ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా పాక్ అణ్వాయుధాలను సౌదీ కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పాకిస్థాన్-సౌదీ అరేబియా మధ్య ఇటీవలే రక్షణ ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ఇరువురిలో ఏ దేశంపై దాడి జరిగినా రెండింటిపై దాడిగా భావించి ఎదుర్కొంటారు. ఈ ఒప్పందంపై భారత విదేశాంగశాఖ కూడా స్పందించింది. జాతీయ భద్రతతోపాటు ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వంపై ఈ ఒప్పందం పరిణామాలు ఎలా ఉంటాయనే దానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. జాతీయ ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నట్టు వెల్లడించింది. ఇక, కొన్ని నెలల క్రితం భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్, సౌదీల మధ్య రక్షణ ఒప్పందం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఎయిర్‌పోర్టులపై సైబర్ అటాక్!

### ఐరోపా దేశాలలో విమాన సర్వీసులు రద్దు, ఆలస్యం

లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాలు సైబర్ దాడికి గురయ్యాయి. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలువంటి సేవలు నిలిచిపోయినట్టు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాదిమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. విమానాల స్థితిని తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు సూచించారు. సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్-ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు.

ప్రస్తుతం సిస్టంను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని.. త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. యూరప్‌లోని దాదాపు అన్ని ప్రఖ్యాత విమానాశ్రయాలు సైబర్ దాడికి గురైనట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సిస్టమ్ ప్రొవైడర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యవల్ల విమానాలు ఆలస్యమవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపాయి.



### డాలస్ ఎయిర్‌పోర్టులో...

ఇదిలావుంటే, అగ్రరాజ్యం అమెరికాలో విమాన సర్వీసులకు ఆటంకం ఏర్పడింది. టెలికాం సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు పేర్కొన్నారు. దీని కారణంగా డాలస్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో 1,800 విమానాలపై ప్రభావం పడింది. ఎస్‌ఏతో సంబంధంలేని స్థానిక టెలికాం కంపెనీ పరికరాల్లో సమస్య ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈక్రమంలో డాలస్ ఎయిర్‌పోర్టులో 20 శాతం విమానాలు రద్దయ్యాయి. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 200కంటే ఎక్కువ విమానాలు రద్దుకాగా.. 500కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. విమానాలను ట్రాక్ చేసే ఫ్లైట్అవేర్ ప్రకారం.. సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 1,100కు పైగా విమానాలు చాలా ఆలస్యం కానున్నట్లు తెలిపింది. ఈ ఏడాది ఎఫ్ఏ తన కమ్యూనికేషన్ సర్వీసుల్లో అనేక సమస్యలు ఎదుర్కొంది. గురువారం కూడా డెన్వర్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో సాంకేతిక సమస్య తలెత్తడంతో విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. యూఎస్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లోని సమస్యల పరిష్కారానికి జులైలో అమెరికా ప్రభుత్వం 12.5 బిలియన్ డాలర్ల నిధులు మంజూరుచేసింది.



# హమ్మో..గుమ్మడి!

### 969 కేజీల గుమ్మడికాయతో రష్యా రైతు రికార్డు

రష్యాకు చెందిన ఓ రైతు అతి పెద్ద గుమ్మడికాయను పండించి రికార్డు సృష్టించాడు. దాదాపు మెట్రిక్ టన్ను బరువున్న భారీ గుమ్మడికాయను పండించి అలెగ్జాండర్ చునోవ్ రికార్డు నెలకొల్పాడు. మాస్కోలో జరిగిన భారీ కూరగాయల పోటీల్లో దీనిని ప్రదర్శించారు. దీని బరువు 969 కేజీలు ఉండడంతో.. రష్యాలోనే అతిపెద్ద గుమ్మడికాయగా రికార్డు సృష్టించింది. దీనిని పండించేందుకు ఆరు నెలలకంటే ఎక్కువ సమయం పట్టిందని చునోవ్ వెల్లడించాడు. నేల, గాలిని వేడి చేసే ప్రత్యేక గ్రీన్ హౌస్‌ను నిర్మించి అందులో జాగ్రత్తగా దీనిని పండించినట్టు చెప్పాడు. ఎరువులు, నీటిని ఖచ్చితమైన మోతాదులో అందించినట్టు వివరించాడు. ఈ పోటీల్లో దాదాపు మూడు వేలమందికి పైగా రైతులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. 144 కేజీల బరువైన పుచ్చకాయ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు.

## రెండునెలల్లో

# దేశం విడిచిపొండి

### సిరియన్లకు అమెరికా హెచ్చరిక



అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా.. సిరియన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. దీనికింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద వేలాదిమంది సిరియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్టు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ స్పష్టం చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడివారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశంవీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామన్నారు.

# స్మృతి మంధాన మెరుపు శతకం వృథా

- మూడో వన్డేలో పోరాడి ఓడిన భారత్
- 2-1తో సిరీస్ కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత మహిళల జట్టు పోరాడి ఓడింది. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో టీమిండియా 43 పరుగుల తేడాతో పరాజయం పాలయింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆసీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్.. బ్యాటర్లందరూ చెలరేగి ఆడటంతో భారీ స్కోరు చేసింది. బెత్ మూనీ (138: 75 బంతుల్లో 23 ఫోర్లు,1 సిక్స్)శతకానికితోడు ఇతర బ్యాటర్లూ రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 47.5 ఓవర్లలో 412 పరుగుల భారీ చేసి ఆలౌటైంది. ఈ కొండంత లక్ష్యఛేదనలో భారత్ 47.5 ఓవర్లలో 369 పరుగులకు ఆలౌటైంది. భారత స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన (125: 63 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లు) మెరుపు శతకం వృథా అయింది. దీప్తి శర్మ (72: 58 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు), హర్మన్ ప్రీత్ కౌర్ (52: 35 బంతుల్లో 8 ఫోర్లు) అర్ధ శతకాలు చేసినా భారత్‌కు ఓటమి తప్పలేదు. స్నేహ్ రాణా (35) పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో గిమ్‌గార్త్ 3, మేగాన్ షట్ 2, ఆష్లీన్ గార్డనర్, తహ్లియా మెక్‌గ్రాత్, గ్రెస్ హారిస్, జార్జియా వేల్హామ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఆసీస్ బ్యాటర్లలో ఓపెనర్ జార్జియా వాల్ (81:68 బంతుల్లో 14ఫోర్లు) మెరవగా.. నాలుగో స్థానంలో వచ్చిన బెత్ మూనీ సెంచరీ చేసింది. వన్‌డౌన్‌లో వచ్చిన ఎల్లీస్ పెర్రీ (68: 72 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు) హాఫ్ సెంచరీ చేసింది. ఆష్లీన్ గార్డనర్, (39: 24 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించగా.. జార్జియా వేర్హోమ్ (16), తహ్లియా మెక్గ్రాత్ (14), అలానా కింగ్ (12) పరుగులు చేశారు. 44 ఓవర్లకు 377/4తో ఉన్న ఆసీస్ తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయి అలౌటయింది.భారత బౌలర్లలో అరుంధతి రెడ్డి 3, దీప్తి శర్మ 2, రేణుకా సింగ్ 2, క్రాంతి గౌడ్, స్నేహ్ రాణా తలో వికెట్ తీశారు.

ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా బెత్ మూనీ, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా స్మృతి మంధాన ఎంపికయ్యారు.

కాగా బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమానికి మద్దతుగా నిలిచేందుకు భారత మహిళా క్రికెటర్లు ఈ మ్యాచ్‌లో పింక్ జెర్సీ ధరించారు.


### మంధాన రికార్డు సెంచరీ

అద్భుతమైన ఫామ్‌లో ఉన్న భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన వన్డే క్రికెట్లో మరో రికార్డు సృష్టించింది. ఈ ఫార్మాట్‌లో రెండో ఫాస్టెస్ట్ సెంచరీ (50 బంతుల్లో) చేసిన క్రికెటర్‌గా ఘనత సాధించింది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో మందాన (125: 63 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్సులు) వీరబాదుడుతో ఈ ఫీట్ అందుకుంది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఆమె 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. దీంతో మహిళల వన్డే క్రికెట్లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ చేసిన భారత క్రికెటర్‌గా రికార్డులకెక్కింది. తర్వాత కూడా అదే జోరు కొనసాగించిన మంధాన 50 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసింది. దీంతో ఆస్ట్రేలియా క్రికెటర్లు బెత్ మూనీ (57 బంతుల్లో), కరెన్ రోల్టన్ (57 బంతుల్లో)ను అధిగమించింది. ఆసక్తికర విషయం ఏంటంటే. బెత్ మూనీ ఈ మ్యాచ్లోనే 57 బంతుల్లో సెంచరీ చేసి రోల్టన్ సరసన నిలిచింది. అయితే, కొద్దిసేపటికే వారిద్దరి రికార్డును స్మృతి బ్రేక్ చేసింది. మొత్తమ్మీద ఆసీస్ ప్లేయర్ మెగ్ లానింగ్ (45 బంతుల్లో) ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది.

అంతేకాకుండా వరుసగా రెండు వన్డేల్లో సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా మంధాన నిలిచింది. ముల్లాన్‌పూర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలోనూ మంధాన (117) శతకం చేసిన సంగతి తెలిసిందే.

### కోహ్లి రికార్డు బ్రేక్

ఈ మ్యాచ్‌కు ముందు వన్డేల్లో (పురుషుల, మహిళల క్రికెట్) వేగవంతమైన సెంచరీ చేసిన భారత క్రికెటర్‌గా విరాట్ కోహ్లి (52 బంతుల్లో) ఉండేవాడు. ఇప్పుడా రికార్డును మంధాన బద్దలు కొట్టింది. కోహ్లి కూడా ఆస్ట్రేలియాపైనే (2013లో) ఈ ఘనత సాధించడం విశేషం.




# పాక్‌కు ఐసీసీ షాక్?

- సూపర్-4లో భారత్‌తో మ్యాచ్‌కు పైక్రాఫ్టే రిఫరీ

ఆసియా కప్‌లో ఆదివారం భారత్‌తో సూపర్-4 దశలో తలపడనున్న పాకిస్థాన్‌కు ఐసీసీ షాక్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ మ్యాచ్‌కు కూడా ఆండీ పైక్రాఫ్ట్‌నే రిఫరీగా ఐసీసీ నియమించినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయం అధికారికంగా ధ్రువీకరణ కాలేదు. పైక్రాఫ్ట్ గత ఆదివారం గ్రూప్ స్టేజ్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో టీమ్ ఇండియా ఆటగాళ్లు మ్యాచ్ అనంతరం పాకిస్థాన్ క్రికెటర్లతో కరచాలనం చేయడానికి ఆసక్తి చూపలేదు. మ్యాచ్లో పాకిస్థాన్‌పై సాధించిన విజయాన్ని కూడా టీమ్ ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. పహల్గాం ఉగ్రదాడి బాధితులు, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న భారత వీర సైనికులకు అంకితమిచ్చాడు. అలాగే టాస్ తర్వాత అతడు, పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘాతో కరచాలనం చేయడానికి విముఖత చూపించాడు.




ఈ ఘటనపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తన అక్కసు వెళ్లగక్కింది. దీనికి మ్యాచ్ రిఫరీ పైక్రాఫ్ట్‌ను బాధ్యుణ్ని చేస్తూ.. ఐసీసీకి రెండు ఫిర్యాదు లేఖలు పంపింది. మొదటి మెయిల్లో అతడిని రిఫరీగా టోర్నీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. రెండో లేఖలో పైక్రాఫ్ట్‌ను కనీసం పాక్ మ్యాచ్‌లకైనా దూరం పెట్టాలని అభ్యర్థించింది. అయితే పాక్ ఫిర్యాదులను ఐసీసీ బుట్టదాఖలు చేసింది. కరచాలన వివాదంలో రిఫరీ పాత్ర లేదని తేల్చి చెప్పింది.

అలాగే ఇటీవల జరిగిన పాకిస్థాన్, యూఈఏ మ్యాచ్‌కు కూడా ఆయననే రిఫరీగా నియమించింది. దీంతో టోర్నీని బహిష్కరించాలని చూసిన పాకిస్థాన్ చివరకు తప్పనిసరి పరిస్థితుల్లో యూఈఏతో మ్యాచ్ ఆడింది. కానీ ఆ జట్టు సమయానికి మైదానానికి చేరుకోలేదు. దీంతో షెడ్యూలు కన్నా గంట ఆలస్యంగా మ్యాచ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా.. సూపర్ 4లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు కూడా తిరిగి పైక్రాఫ్ట్‌ను రిఫరీగా నియమిస్తూ ఐసీసీ తీసుకున్న నిర్ణయం.. దాని తటస్థ వైఖరిని చాటి చెబుతోంది. ఈ నేపథ్యంలో సూపర్ 4లో భారత్, పాక్ మ్యాచ్‌పై ఉత్కంఠ రేగుతోంది. ఆ రోజున పాకిస్థాన్ ఆటగాళ్లు.. మళ్లీ ఏదైనా గందరగోళానికి తావిస్తారా అనే అసక్తి నెలకొంది.

# అంతర్జాతీయ టీ-20ల్లో 100 వికెట్లు..

## తొలి భారత బౌలర్‌గా అర్ష్‌దీప్

టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డు సృష్టించాడు. భారత్ తరఫున అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో వంద వికెట్ల క్లబ్‌లో చేరిన తొలి బౌలర్‌గా రికార్డు సాధించాడు. ఆసియా కప్-2025 టోర్నమెంట్లో భాగంగా ఒమన్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ ఈ ఘనత సాధించాడు. అర్ష్‌దీప్ గత కొంతకాలంగా బెంచ్‌కే పరిమితమైన విషయం తెలిసిందే. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా టెస్టుల్లో అరంగేట్రం చేస్తాడని భావించినా.. ఐదు టెస్టుల్లో అతడికి ఒక్కదాంట్లోనూ ఆడే అవకాశం రాలేదు. అయితే, ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్ టోర్నీలో మాత్రం అర్ష్ దీప్ సింగ్ ఆడటం ఖాయమని విశ్లేషకులు భావించారు. కానీ ఈ టోర్నీ జరుగుతున్న యూఏఈ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉన్నందున పధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడికే తుదిజట్టులో దక్కింది. ఈ టోర్నీలో యూఏఈ, పాకిస్తాన్ జట్లను ఓడించి సూపర్-4కు అర్హత సాధించిన టీమిండియా.. లీగ్ దశలో చివరి మ్యాచ్‌లో శుక్రవారం ఒమన్‌తో తలపడింది. ఈ నామమాత్రపు మ్యాచ్‌లో బుమ్రాకు విశ్రాంతినిచ్చిన యాజమాన్యం అర్ష్‌దీప్‌ను ఆడించింది. ఈ మ్యాచ్‌లో అర్షదీప్ సింగ్.. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లా (1)ను అవుట్ చేయడం ద్వారా అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో వందో వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు.

ఈ నేపథ్యంలో టీమిండియా తరఫున పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అర్షదీప్ సింగ్ తన రికార్డును నిలబెట్టుకోవడంతో పాటు.. వంద వికెట్ల క్లబ్‌లో చేరిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు. అంతేకాదు.. తక్కువ మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత సాధించిన బౌలర్ల జాబితాలో మూడో స్థానం సంపాదించాడు. అంతర్జాతీయ టీ-20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అఫ్ఘానిస్థాన్ మేటి స్పిన్నర్ రషీద్ ఖాన్ (173) మొదటి స్థానంలో ఉన్నాడు. రషీద్ 53 మ్యాచ్‌ల్లో 100 వికెట్ల ఘనత అందుకోగా.. 26 ఏళ్ల లెఫ్టార్మ్ పేసర్ అర్షదీప్ సింగ్ 64 మ్యాచ్‌ల్లో వంద వికెట్లు సాధించాడు.




# ఒమన్ జట్టు పోరాట పటిమ అద్భుతం..

ఆసియా కప్ గ్రూప్ దశలో తమ చేతిలో ఓడినప్పటికీ ఒమన్ క్రికెట్ జట్టుపై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రశంసలు కురిపించాడు. మ్యాచ్ ఆద్యంతం అద్భుత పోరాట పటిమ కనబరిచారని కొనియాడాడు. ఇందుకు ప్రధాన కారణం వారికోచ్ సులక్షణ్ కులకర్ణి అంటూ సూర్య ప్రశంసించాడు. ఆసియా కప్-2025 టీ20 టోర్నీలో భారత్, పాకిస్తాన్, యూఏఈతో పాటు ఒమన్ కూడా గ్రూప్- ఏ నుంచి పోటీపడింది. పాక్, యూఏఈ చేతిలో ఓడిన ఒమన్.. శుక్రవారం నాటి మ్యాచ్‌లో టీమిండియా చేతుల్లో మరో ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. 189పరుగుల విజయలక్ష్యాన్ని ఒమన్ దాదాపు ఛేదించినంత పని చేసింది.పటిష్ట భారత జట్టుతో ఒమన్ బౌలింగ్ పరంగా, బ్యాటింగ్ పరంగా రాణించి గట్టిపోటీనివ్వడం విశేషం. ఈనేపథ్యంలో మ్యాచ్ అనంతరం భారత జట్టు కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఒమన్ అద్భుతంగా ఆడింది. వారి ఆట నన్ను ఆకట్టుకుంది. నమ్మశక్యం కాని రీతిలో ఆడారు. వారి కోచ్ సులూ సర్ వల్లే ఇది సాధ్యమైంది. ఆయన వారిలో పట్టుదలకు కారణం. ప్రత్యర్థి ముందు తేలికగా తలవంచకూడదనే ధైర్యాన్ని నూరిపోశారు. ఒమన్ జట్టు బ్యాటింగ్ చేస్తుంటే చూడముచ్చటగా అనిపించిందని కితాబు ఇచ్చాడు.

ఇక యూఏఈ, పాక్ జట్లతో మ్యాచ్లతో బెంచ్ కే పరిమితమైన పేసర్లు అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా ఒమన్‌తో నామమాత్రపు మ్యాచ్ ఆడిన విషయం తెలిసిందే. అర్షదీప్ నాలుగు ఓవర్ల కోటాలో 37 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీయగా.. హర్షిత్ మూడు ఓవర్ల బౌలింగ్లో 25 రన్స్ ఇచ్చి ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఒమన్ వంటి జట్టుకు కూడా వీరు పరుగులు ధారాళంగా సమర్పించుకోవడంతో విమర్శలు వచ్చాయి. అయితే, సూర్య మాత్రం వారిద్దరికి అండగా నిలిచాడు. అకస్మాత్తుగా బెంచ్ నుంచివచ్చి ఆడటం కాస్తకష్టంగానే ఉంటుందని వారిద్దరికీ మద్దతు పలికాడు. ఇక తదుపరి పాకిస్థాన్‌తో సూపర్-4 మ్యాచ్‌కు తాము పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. టీమిండియా బ్యాటర్ సంజు శాంసన్ కూడా ఒమన్ జట్టు బాగా ఆడిందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా వారి బౌలర్లను ప్రశంసించాడు. ఒమన్ ఆటగాళ్లు నిజంగా బాగా బౌలింగ్‌చేశారు. పవర్‌ప్లేలో కూడా వారు చక్కటి బంతులు వేశారు. స్వింగ్ కూడా రాబట్టారని సంజు శాంసన్ అన్నాడు.

# పవన్ కాదు, తుపాను!



పవన్ కల్యాణ్ ఫ్యాన్స్‌తోపాటు సినీప్రియులంతా ఎదురుచూస్తోన్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే దీనిపై వరుస పోస్టులతో పవన్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు వీరి జాబితాలో యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చేరారు. తాజాగా సిద్ధూ 'ఓజీ' హైప్‌గురించి తన స్టయిల్లో పోస్ట్ పెట్టారు. దాన్ని అభిమానులు షేర్ చేస్తున్నారు. "ఓజీ" హైప్ ప్రభావం మా హెల్త్‌పై పడేలా ఉంది. 25 వరకూ మేం ఉంటామో, పోతామో కూడా అర్థం కావట్లేదు. ఇప్పుడే ఇలాఉంటే ఇక 25 తర్వాత పరిస్థితి ఏంటో? మీరు పవన్ కాదు.. మీరు గాలి తుపాను.." అంటూ పవన్‌ను తన పోస్టుకు ట్యాగ్ చేశారు. దర్శకుడిని ట్యాగ్ చేస్తూ ఓజీ ఓ అద్భుతమని సిద్ధూ పేర్కొన్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులో పవన్ పాడిన జపనీస్ పాటను విడుదల చేసింది. "చిన్నప్పుడు నా గురువు చెప్పిన హైకూ చెప్తాను విను. వాషి యో వాషి.." అంటూ పవన్ చెప్పిన జపనీస్ హైకూ ఆకట్టుకుంటోంది. ఇదిలావుంటే.. సలార్ నటి శ్రేయరెడ్డి కూడా ఓజీలో ఉందని చెప్తూ.. ఆమెపై ఫస్ట్ లుక్ పోస్టర్‌ని మేకర్స్ రివీల్ చేశారు. దీనిలో మాత్రం ఆమె పూర్తిగా ఒక ఊహించని అవతార్‌లో ఉందని చెప్పాలి. ఓజిలాంటి స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ చిత్రంలో ఆమెని కూడా ఒక స్టైలిష్ లుక్‌లోనే చాలామంది ఊహించుకున్నారు. కానీ సుజీత్ మాత్రం ఆమెని మాస్ అవతార్‌లోకి మార్చేశాడు. ఈమె ఈ సినిమాలో గీత అనే పాత్రలో కనిపిస్తుందని కన్ఫర్మ్ చేశారు. ఇక సినిమాలో ఆమె పెర్ఫార్మెన్స్ ఎలా ఉందోనన్న ఆసక్తిని పోస్టర్ రేకెత్తిస్తోంది.




## ఫైనల్ షెడ్యూల్‌కు.. టాక్సిక్





కన్నడ స్టార్ యశ్ 'కేజీయఫ్', 'కేజీయఫ్-2' చిత్రాలతో ఒక్కసారిగా స్టార్ హీరో అయిపోయాడు. ఇక ఆ సినిమాలు ఇచ్చిన క్రేజ్‌తో ఆయన ప్రస్తుతం పలు ప్రెస్టీజియస్ ప్రాజెక్టుల్లో నటిస్తున్నాడు. యశ్‌నుంచి రానున్న తరువాతి చిత్రం 'టాక్సిక్'. లేడీ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ ప్రెస్టీజియస్‌గా రూపొందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సినిమాకు సంబంధించి తాజాగా అప్‌డేట్ ఏంటంటే.. చివరి షెడ్యూల్ షూటింగ్ త్వరలో జరుపుకోనుందని. ముంబయిలో నిర్వహించే 45 రోజుల షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తారని టాక్. వాటితోపాటు పలు యాక్షన్ సీక్వెన్స్‌లూ ఉంటాయట. సినిమాను కన్నడతోపాటు ఇంగ్లీష్‌లో చిత్రీకరిస్తున్నారు. నయనతార, కియారా అద్వానీ, తార సుతారియా తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న సినిమాను 2026 మార్చి 19న రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## మహాభారతం..
## సినిమా కాదు యజ్ఞం!

'మహాభారతం' ప్రాజెక్టు కోసం 30యేళ్లుగా కలలుగంటున్నా అంటున్నారు ఆమిర్‌ఖాన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ -'ఇతిహాసానికి జీవం పోయడానికి మూడు దశాబ్దాలుగా ప్రయత్నిస్తున్నా. ఇది నా జీవితంలో అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్. ఈ సినిమా కోసం ఇప్పటికే పనులు ప్రారంభించాం. మరో రెండు నెలల్లో స్క్రిప్ట్ పనులు మొదలవుతాయి. దీనిని సినిమాగా కాకుండా యజ్ఞంలా పూర్తి చేయాలనుకుంటున్నా. నిజంగా దీనికోసం 30యేళ్లుగా ప్రణాళికలు వేసుకుంటున్నా. నా జీవితంలోనే అతి ముఖ్యమైన ప్రాజెక్ట్, ఎక్కువ సమయం పట్టొచ్చు. అందరూ మెచ్చేలా రూపొందిస్తా.. సిద్ధంగా ఉండండి' అన్నారు ఆమిర్. గతంలోనూ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. 'మహాభారతాన్ని ఒకేభాగంలో చూపించలేం. అందుకే సిరీస్‌లుగా అందించాలని నిర్ణయించుకున్నా. భారీస్థాయిలో ప్రాజెక్ట్ రూపొందుతుంది. ఇండస్ట్రీలో ఎంతోమంది దర్శకులు దీనికోసం వర్క్ చేయనున్నారు. కథ పూర్తైన తర్వాత ఆర్టిస్టులను ఎంపిక చేస్తాం' అన్నారు. ఇక ఆమిర్‌ఖాన్ ఇటీవలే 'సితారే జమీన్ పర్', 'కూలీ' సినిమాలతో ప్రేక్షకులను మెప్పించారు. ప్రస్తుతం 'లాహోర్: 1947'లో నటించేందుకు సిద్ధమయ్యారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. ఇందులో సన్నీదేవోల్ కీలకపాత్రలో కనిపించనున్నారు.

## మళ్లీ వస్తున్న... శివ

కొన్ని సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోతాయి. వాటిలోని సన్నివేశాలు ఎప్పటికీ ట్రెండింగ్‌లో ఉంటుంటాయి. అలాంటి వాటిలో 'శివ' ఒకటి. నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం మరోసారి అలరించేందుకు సిద్ధమైంది. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా నాగార్జున దీని రీ రిలీజ్ తేదీని ప్రకటించారు. నవంబర్ 14న సినిమా 4కే వెర్షన్లో విడుదల కానున్నట్లు తెలిపారు. 1989లో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై 'శివ' విడుదలై టాలీవుడ్‌లో చరిత్ర సృష్టించింది. 'శివ' సినిమాకు ముందు దీని తర్వాత అనేంతగా ప్రభావం చూపింది. దీని రీరిలీజ్ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. "కొన్ని సినిమాలు తరాలుమారినా నిత్యనూతనంగానే ఉంటాయని నాన్న అనేవారు. అలాంటి చిత్రాల్లో 'శివ' ఒకటి. ఇప్పుడీ సినిమాను 4కేలో రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనకు ఇది మా నివాళి" అని తెలిపారు. మాఫియా నేపథ్యంలో కాలేజీ కుర్రాళ్ల మధ్య జరిగే రాజకీయాలపై సినిమా రూపొందింది. నాగార్జున సరసన అమల నటించిన ఈ చిత్రంలోని పాటలు నేటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి.




## ప్రీ విజువలైజేషన్‌లో
# సుక్కూ కథ

ఓవైపు స్టార్ కథానాయకుల చిత్రాలకు దర్శకత్వం వహిస్తూనే.. మరోవైపు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై వైవిధ్యభరితమైన సినిమాల్ని నిర్మిస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్నారు సుకుమార్. నిర్మాతగా ఆయన ప్రయాణం మొదలై పది వసంతాలు పూర్తయింది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో 'కుమారి 21ఎఫ్', 'ఉప్పెన', 'విరూపాక్ష', '18పేజెస్', 'గాంధీతాత చెట్టు'లాంటి విజయవంతమైన సినిమాల్నిచ్చిన ఆయన.. ఈ రానున్న రెండేళ్ల కాలంలో మరో ఆరు చిత్రాల్ని తెరపైకి తీసుకు రానున్నారు. వాటిలో రామ్‌చరణ్, బుచ్చిబాబు సానాల 'పెద్ది', నాగ చైతన్య కార్తీక్ దండుల కొత్త సినిమా ఉన్నాయి. సుకుమార్ నిర్మాణ భాగస్వామ్యంలో ముస్తాబవుతున్న ఈ రెండు పాన్ ఇండియా సినిమాలు వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇక 'పెద్ది' తర్వాత చరణ్ చేయనున్న కొత్త చిత్రానికి సుకుమార్ దర్శకత్వంతోపాటు నిర్మాణ భాగస్వామిగానూ వ్యవహరించనున్నారు. ప్రస్తుతం ఈ స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరోవైపు ప్రీ విజువలైజేషన్ పనులు చకచకా సాగుతున్నాయని చిత్ర వర్గాలు ప్రకటించాయి. ఇక వీటితోపాటు మరో మూడు సినిమాలూ సెట్స్‌పైకి వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. వాటి వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.





## షారుక్ చెప్పాడు..
# నేను ఆచరిస్తున్నా..!

ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్టుతో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి-2'నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి-2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

"18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నాను" అని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రానుంది.

ఇక 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్లో దీపిక నటించడం లేదంటూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ దీనిపై పరోక్షంగా పోస్ట్ పెట్టారు. "జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు. కానీ, తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చు" అని రాసుకొచ్చారు. ఈ వ్యవహారంపై దీపిక ఎలా స్పందిస్తారా? అని అందరూ అనుకున్నారు. అయితే ఆమె షారుక్ సినిమా గురించి తెలుపుతూ తన నిర్ణయాల గురించి మాట్లాడటం అందరిలో ఆసక్తి నెలకొంది.